# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 29, మార్చి 2024 16 పేజీలు


## కమనీయం.. శివపార్వతుల కల్యాణం



8లో...



వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి కల్యాణం గురువారం అత్యంత వైభవంగా జరిగింది.

- వైభవంగా ఆది దంపతుల లగ్గం
- కల్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు



### రంజాన్ వేళలు

ఇఫ్తార్ సా॥ 06 : 38

సహర్ ఉ॥ 04 : 59

## కాషాయ జెండా మరోసారి

# ఎగిరేనా..?

- అభివృద్ధి మంత్రమా.. మోదీ చరిష్మా..?
- కరీంనగర్ పార్లమెంట్‌పై బండి సంజయ్ స్పెషల్ ఫోకస్



కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: ఉద్యమాలకు పురిటి గడ్డ... విలక్షణమైన ఓటర్ల తీర్పుకు అడ్డా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం. మరి పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాన పార్టీలు వారి అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. గత సంవత్సరం నుంచే ఈ సారి కూడా ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్న నేతలు అంత ఒకవైపు ఓటర్లను, మరోవైపు టిక్కెట్ కేటాయించే అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమై కొంతమంది టిక్కెట్ కూడా కైవసం చేసుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ కోసం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుండి అనేక మంది ఆశావహులు దరఖాస్తు చేసుకొని పావులు కదిపినప్పటికీ, సిటింగ్ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్‌కే పార్టీ అధిష్టానం టిక్కెట్ కేటాయించింది.

2 లో..

## నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా

# జీవన్‌రెడ్డి



45 ఏళ్లుగా రాజకీయాల్లో అలుపెరుగని ప్రజా నాయకుడు

1977లో రాజకీయ ప్రవేశం - 1980లో మల్యాల సమితి అధ్యక్షులు 1983లో మంత్రిగా బాధ్యతలు

10 సార్లు ఎమ్మెల్యేగా పోటీ 6 సార్లు గెలుపు రెండు సార్లు కరీంనగర్ ఎంపిగా పోటీ కేసీఆర్‌పై సల్ప మెజార్టీతో ఓటమి

పదవిలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల మధ్యనే ఎంపి అభ్యర్థిగా ప్రకటించగానే కార్యకర్తల్లో ఉత్సాహం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తాటిపర్తి జీవన్‌రెడ్డి పేరు ఖరారు చేసింది. తెలంగాణ ర్త్రాషంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజకీయాల్లో 45 సంవత్సరాలుగా అలుపెరుగని ప్రజా నాయకుడు,పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తనకు తానే సాటి అని చెప్పవచ్చు. నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

2 లో..

## తాగునీటికి ఇబ్బందులు రానివ్వకండి

- ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించండి
- మొక్కల సంరక్షణ జాగ్రత్తలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులతో కొత్తగా వేసిన తాగునీటి బోర్ వెల్, ట్యాంకును పరిశీలించారు.



2లో...

## నీళ్లు లేక ఎండిపోతున్న పంటలు

### ఆందోళనలో రైతులు

8వ పేజీలో...

ఎలిగేడు,ప్రభాతవార్త : ఆరుగాలం కష్టపడి వేసిన పంటలు చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక ఎండిపోతున్న పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో జూన్లో 5.4 సెంటీమీటర్ల వర్షపాతం జూలై లో 68.7, ఆగస్టులో 5.9, సెప్టెంబర్‌లో 22.0, అక్టోబర్లో జీరో పాయింట్ జీరో నవంబర్లో జీరో పాయింట్ వన్ డిసెంబర్‌లో 0.6 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావడంతో చెరువులు, కుంటలు నిండి పుష్కలంగా నీరు ఉన్నాయనే సంతోషంలో రైతులు పంటలు వేశారు.



# నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డి

మొదటి పేజి తురువాయి..



కాగా జీవన్‌రెడ్డి 1951 జనవరి 5న పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి రాంచందర్‌రెడ్డి-చంద్రవ్వలకు మొదటి సంతానం జీవన్‌రెడ్డి. జీవన్‌రెడ్డి భార్య అహల్యదేవి వీరికి ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు రాంచంద్రారెడ్డి, బాలకృష్ణారెడ్డి, చంద్రకృష్ణారెడ్డి. మొదట న్యాయవాది వృత్తిలో కొనసాగుతూనే 1977 రాజకీయాల్లోకి వచ్చి 1980లో మల్యాల సమితి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.1983లో ఎన్టీరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం 1985లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు.తిరిగి 1989లోకాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు.1994లో ఓటమిపాలైన 1996 ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు.1999,2004లో ఎమ్మెల్యేగా ఎన్నికై రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో రెండుసార్లు రోడ్లు,భవనాల శాఖమంత్రిగా పనిచేశారు.కాగా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సేవ చేస్తూ,కాంగ్రెస్ అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ గతంలో అదిష్టానం చెప్పిన విధంగానే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో రెండుసార్లు కెసిఆర్‌పై పోటీచేసి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలై రాష్ట్ర రాజకీయ చరిత్రలో మంచి గుర్తింపు పొందారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ తెలంగాణ సాధనకై తన వంతు కృషి చేయడంతో పాటు ధర్నా,రాస్తారోకోలో పాల్గొని జైలు వరకు వెళ్లివచ్చాడు.రాష్ట్రంలో 2014 ఎన్నికల్లో కూడా టిఆర్‌ఎస్ హవా కొనసాగినా జీవన్‌రెడ్డి తనకున్న ప్రజాబలంతో ఉమ్మడి జిల్లాలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.చరిత్ర సృష్టించాడు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా జెఎన్టీయు కళాశాల,పొలాస వ్యవసాయ కళాశాల,న్యాక్ సెంటర్,కమ్మునూర్,కలమడుగు వంతెన,బోర్నపెల్లి వంతెన,మహిళా డిగ్రీ కళాశాలతో పాటు,నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా సబ్‌స్టేషన్ల నిర్మాణం,రోడ్ల నిర్మాణంతో పాటు,తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేసి ప్రజల మన్ననలు పొందారు.2019 నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు.కాగా 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని తెలుపగా నాకు వద్దు ఓడిపోయాక మంత్రి పదవి ఎందుకని తిరస్కరించారు.దీంతో పార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా కాంగ్రెస్ అదిష్టానం ప్రకటించింది.గతంలో రాహుల్‌గాంధీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వారికి ఎంపి అభ్యర్థి టికెట్ ఇవ్వద్దని ఆదేశాలున్నప్పటికీ జీవన్‌రెడ్డికి నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా కేటాయించడంపై అధిష్టానం జీవన్‌రెడ్డిపై ఎంత నమ్మకంగా ఉందోననిచెప్పవచ్చు.తన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేయాలనే దృఢ సంకల్పంతో ఏ పదవిలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయాలకతీతంగా ప్రజల పక్షాన నిలుస్తున్నారు.నిరంతరం ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజలే తన వారదులుగా పనిచేస్తుంటారు.

**నాటి కుర్చే నేటికీ :** తన తండ్రి తాటిపర్తి రాంచందర్‌రెడ్డి న్యాయవాదిగా వృత్తిలో ఉన్నప్పుడు చేయించిన కట్టె కుర్చిలోనే నేటికి కూర్చుంటున్నారు.ఎంతో మంది కార్యకర్తలు మంత్రి హోదాలో ఉన్నప్పుడు సోఫా సెట్లు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ తాను నిరాకరించి తన తండ్రి చేయించిన కట్టె కుర్చికే కలర్లు వేయిస్తూ నేటికి అందులోనే కూర్చుని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారు.

# తాగునీటికి ఇబ్బందులు రానివ్వకండి

మొదటి పేజి తురువాయి..

సందర్భంగా గ్రామంలో తాగునీటికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, బోరు ఎన్ని ఫీట్లు వేశారు, గ్రామంలో ఎన్ని ట్యాంకులు ఉన్నాయి, వాటి సామర్థ్యం ఎంత, ఎక్కడి నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు అని అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మార్చి 31 లోపు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని, లేకపోతే నిధులు ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ అంశానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం ఇదే గ్రామంలో నర్సరీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకానికి తీసుకుంటున్న చర్యలు, ఏమేం మొక్కలు ఎక్కువగా పెంచుతున్నారని సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే పూల మొక్కలు, బెండ తోటను పరిశీలించారు. చాలా చక్కగా పెంచుతున్నారని సిబ్బందిని అభినందించారు. వేసవి నేపథ్యంలో మొక్కలు వాడిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని అందించాలని కలెక్టర్ సూచించారు. మొక్కల సంరక్షణపైనే ప్రత్యేక దృష్టి సారించాలని, హరితహారానికి అన్ని మొక్కలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీల హాజరు, ఏమేం పనులు చేపట్టారని తెలుసుకున్నారు. వేసవి కాలం నేపథ్యంలో ఉదయం పూటనే కూలీలతో పనులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్య ప్రకాశ్, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ ప్రభాకర్, ఎంపీఓ జగన్మోహన్ రెడ్డి, ఆర్ఐ వాస్తవిక్, పీఆర్ ఏఈ రమణారెడ్డి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆర్థిక దోపిడి తెలంగాణ ఏర్పాటుతో కెసిఆర్ కుటుంబం

## ప్రాజెక్టులతో పాటు ప్రతి పథకంలో అవినీతి

## రాబోయే ఎన్నికలు ప్రజాస్వామ్య స్వేచ్ఛకు ప్రతీక

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో కెసిఆర్ కుటుంబం ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందింది తప్పా తెలంగాణ ప్రాంతం,ప్రజలు ఎలాంటి అభివృద్ధి చెందలేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో గురువారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్,పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వంశీకృష్ణలు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పరీక్ష లాంటిదని ఎన్నికలు సామాన్యునికి స్వేఛ్చకు ప్రతికగా నిలుస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ ఆశయ సాధనే జీవిత లక్ష్యంగా చేసుకున్న గొప్ప వ్యక్తి కాకాని రాష్ట్ర ఏర్పాటు తర్వాత బిఆర్‌ఎస్ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చలేదని,కెసిఆర్ స్వార్ధ ఆర్థిక ప్రయోజనం కోసం ఎగువన లభించే నీళ్లను కిందకి తెచ్చాడు.మళ్లీ పైకి ఎత్తిపోసే విధంగా 3 లిఫ్టలతో చేసారని 40 వేల కోట్లున్న కాళేశ్వరం ప్రాజెక్టును ప్రాజెక్టు 3 రేట్లు పెంచారని ధ్వజమెత్తారు.అంబేద్కర్ దూర దృష్టితో రాష్ట్ర ఏర్పాటు జరిగిందని అన్నారు.కెసిఆర్ దోపిడి అంతా మన కళ్ల ముందు ఉన్న చరిత్రని అన్నారు.వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేసి ప్రజల ముందు ఉంచామన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి రెఫరండం లాంటిదని ప్రజలు మూడు నెలల పాలన చూసి మాకు ఓట్లు వేస్తారని పేర్కొన్నారు.చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ కెసిఆర్ తన స్వార్థ రాజకీయాల కోసమే తెలంగాణలోని అన్ని వనరులు ఉపయోగించుకున్నారని 10 సంవత్సరాల పాలనలో ప్రాజెక్టులలో అవినీతి మద్యం కుంభకోణం ఫోన్ టాపింగ్ ధరణిలో అవకతవకలు ప్రతి సంక్షేమ పథకంలో అవినీతి అక్రమాలు జరగాలని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు.పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ఎ పని చేసిన కష్టపడితేనే ఫలితం దక్కుతుందని అందులో బాగంగానే మా తాతా కాకా మా నాన్న అడుగు జాడల్లో నడుచుకుంటూ వ్యాపారంలో ఎంతో అభివృద్ధి చెందామని రాజకీయాల్లో సేవా చేద్దామని ఉద్దేశంతో చేరడం జరిగిందని పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రజాసేవా చేయడానికి పోటీ చేస్తున్నానని అందరి ఆదరాభిమానాలతో గెలుపొంది ప్రజల సేవ చేయడమే తన అభిమతం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, తాటిపర్తి శోభారాణి, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్,గిరి నాగభూషణం,కొత్త మోహన్, మన్సూర్, రాధాకిషన్, చాంద్‌పాషా, రజినికాంత్, గుంట జగదీశ్వర్, మధు తదితరులున్నారు.



## కాషాయ జెండా మరోసారి

# ఎగిరేనా...?

మొదటి పేజి తురువాయి..



టికెట్ తనకే వస్తుందన్న ధీమాతో నియోజకవర్గంలో గడిచిన సంవత్సరకాలంలో మూడుసార్లు పాదయాత్ర ద్వారా బండి సంజయ్ ప్రజల్లోకి వెళ్లారు...బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి చేయలేదు... నిధులు తేలేదు అని విమర్శించే వారికి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు అని చెప్పుకోవచ్చు.. ఎందుకంటే ఏకంగా తాను ఎంపిగా ఉండి ఎన్ని నిధులు తీసుకొని వచ్చారో కరపత్రాలతో పాటు, చాలా ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి తెచ్చిన నిధుల గురించి ప్రజలకు వివరించారు. కార్పొరేటర్ నుండి ఎంపీగా ఎదిగిన బండి సంజయ్‌కి బీజేపీ అధిష్టానం కూడా వారి వంతు సహాయ సహాకారాలు వందశాతం అందించిందనే చెప్పవచ్చు. ఎందుకంటే మొదటిసారిగా 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా సంజయ్ గెలుపొందిన వెంటనే, పార్టీ బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పింది.. అంతేకాకుండా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతను కూడా కట్టబెట్టింది.. దీంతో సంజయ్ రాష్ట్ర స్థాయి నుండి జాతీయ నాయకుడిగా ఎదిగారు అని చెప్పడంతో అతిశయోక్తి లేదు. ఎంత ఎదిగినా మళ్ళీ తన ఉనికి చాటు కోవాలంటే ఇంట గెలిచి రచ్చ గెలవాల్సిందే అన్న నానుడి మేరకు మళ్ళీ కరీంనగర్ పార్లమెంట్‌లో పోటీ చేసి ఎంపీగా గెలిస్తే ఈసారి కేంద్రమంత్రి పదవి వస్తుందనే ధీమాతో సంజయ్ ప్రజల్లోకి మరోసారి వెళ్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధానంగా మూడు జిల్లాలకు విస్తరించి ఉంది... అందులో కరీంనగర్, వేములవాడ జిల్లాలో పూర్తి భాగంగా, సిద్దిపేట జిల్లాలో పాక్షికంగా విస్తరించి ఉంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.. కరీంనగర్, చొప్పదండి, మానకొండురు, హుజూరాబాద్, హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాలు ఉన్నాయి. జనవరి నెలలో జిల్లా ఎన్నికల అధికారులు ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 17,88,000 పైగా ఓటర్‌లు ఉన్నారు.. వారిలో అత్యధికంగా మహిళలు 9,14,000కు పైగా ఉండగా, పురుష ఓటర్‌లు మాత్రం 8,73,000కు పైగా ఉన్నారు. ఇతరులు 102 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. 2019 ఎన్నికల్లో 89508 ఓట్ల మెజారిటీతో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్, బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌పై విజయం సాధించారు... ప్రస్తుతం ఈ 7 నియోజకవర్గాల పరిధిలో ఒక్క బీజేపీ అభ్యర్థి కూడా గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన వారు గెలుపొందలేదు.. దీంతో బీజేపీ పార్టీ అభ్యర్థి ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని గడిచిన 10 సంవత్సరాల్లో పరిపాలించిన విధానం మరోవైపు సంజయ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు. దేశంలో అయోధ్య రామమందిర నిర్మాణం, హిందూత్వ ఎజెండా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిష్మా మరింత కలిసొచ్చే అంశాలు అని సంజయ్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఎన్నికల ప్రచారంలో మరింత చురుకుగా ముందుకు సాగుతున్నారు.. ఎలాగైనా ఈసారి కూడా కరీంనగర్ ఎంపీగా గెలుపొంది, బీజేపీ పార్టీ కాషాయ జెండా ఎగురవేసి మరోసారి తన సత్తా చాటాలనే ఉద్దేశంతో బండి సంజయ్ ఉన్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి... ప్రధానంగా ఈ సారి ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొననుంది.. త్రిముఖ పోటీ తప్పేలాలేదని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.. ఏది ఏమైనప్పటికి గెలుపుపై అన్ని పార్టీల అభ్యర్థులు ధీమాను వ్యక్తం చేస్తున్నప్పటికీ, ఓటర్లు ఎవరివైపు ఉన్నారో తెలియాలంటే ఖచ్చితంగా ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే మరి..! ఎందుకంటే రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి తీర్పు ఇచ్చారో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందే.. ఇక పార్లమెంట్ ఎన్నికల విషయానికి వస్తే కాస్త ఎక్కువే ఆలోచించి ఓట్లు వేసే పరిస్థితులు మాత్రం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి అనే చెప్పుకోవచ్చు.

# శ్రీరామాలయ దేవస్థానం ఆర్చీ నిర్మాణానికి విరాళం అందజేత

**కొడిమ్యాల, ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని రామాలయం దేవస్థానం వద్ద కమాన్ (ఆర్చి) నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులు క్రీ.శే.రిటైర్డ్ ఉపాధ్యాయులు ఊట్కూరి రంగారెడ్డి జ్ఞాపకార్థం వారికుటుంబ సభ్యులు 1 లక్ష 116 రూపాయలు విరాళం శ్రీరామ సేవా సమితి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సంవత్సర కాలంలో దాతల సహకారంతో నూతనంగా రామాలయ దేవస్థానం నిర్మాణం చేసి ప్రతిష్టాపన చేసుకోవడం జరిగిందని కమిటీ సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులకి కమిటీ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి,మల్లారెడ్డి,కార్తీక్‌రెడ్డి,వెంకటరమణారెడ్డి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మల్లాపూర్‌లో ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్

**మెటుపల్లి, మార్చి28,ప్రభాతవార్త:-**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుల్‌లు సురేష్ ధనుంజయ్‌లపై గురువారం సస్పెన్షన్ వేటు పడింది.విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.మల్లాపూర్ మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 17తేదిన పోలీస్ స్టేషన్‌లో మద్యంసేవించారని వీరిపై ఆరోపణలు రాగా డిఎస్పీ ఉమా మహేశ్వరరావు విచారణ చేపట్టి నివేదికను జిల్లా ఎస్పీకి పంపగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## నర్సింగాపూర్‌లో దొంగతనం

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి బైరగోని మల్లేశం ఇంట్లో దొంగతనం జరిగింది. మల్లేశం ఇంటికి తాళం వేసి వేములవాడకు వెళ్లగా ఇది గమనించిన కొందరు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో గల వెండి గొలుసులను అపహరించినట్లు బాధితుడు మల్లేశం తెలిపారు. దొంగతనం జరిగిన విషయాన్ని బాధితుడు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, గురువారం సంఘటన స్థలాన్ని చందుర్తి పోలీసులు సందర్శించి, దొంగతనానికి సంబంధించి వేలి ముద్రలు సేకరించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి,ఒకరికి గాయాలు



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. వివరాలు.ఇలా ఉన్నాయి. ఓదెల మండలం గుంపులు గ్రామానికి చెందిన తిప్పారపు ఒదమ్మ(75) తన మనవడు విగ్నేష్‌తో కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి ఓ కార్యక్రమానికి హాజరై బైక్‌పై తిరుగు ప్రయాణంలో గుంపులకు వెళుతుండగా ఓ కారు అతివేగంగా వచ్చి ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ఒదమ్మ అక్కడికక్కడే మృతి చెందగా విగ్నేష్ చికిత్స కోసం కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు.ఘటన స్థలానికి స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ సంఘటన స్థలానికి వచ్చి విచారణ నిర్వహిస్తున్నారు. కాగా సంఘటనతో మీర్జంపేట గుంపుల గ్రామాల్లో విషాదం నెలకొంది.

## ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి

-గ్రామానికి బస్సును నడపాలని గ్రామస్థులు విజ్ఞప్తి



**తంగళ్ళపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:-**

తంగళ్ళపల్లి మండలం, గోపాలరావు పల్లె గ్రామానికి బస్సులు నడపాలని గ్రామస్తులు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సిరిసిల్ల నుండి ఇల్లంతకుంట మీదుగా వెళ్ళే బస్సులు మా పక్కన ఉన్న గ్రామం పాపాయ్య పల్లె మీదుగా వెళ్తాయని ఈ బస్సులను మా గ్రామానికి కూడా వచ్చి వెళ్ళే విధంగా రూటు కల్పించాలని డిపో మేనేజర్‌కు గ్రామస్తులు విన్నవించారు. గ్రామానికి బస్సు రాకపోవడంతో ప్రజలు, స్కూల్ పిల్లలు ఇబ్బందులు నానా ఇబ్బందులు పడుతున్నారని డిపో మేనేజర్‌కు తెలియజేశారు. గ్రామానికి వెంటనే బస్సు సౌకర్యం కల్పించి మా సమస్యను తీర్చాలని డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**ధర్మపురి, ప్రభాతవార్త :**

ధర్మపురి మండల కమలాపూర్ గ్రామంలో ఈనెల 26న పులి పద్మ అనే మహిళా హత్యకు గురికాగా,హత్యకు పాల్పడిన నిందితుడు పులి గంగయ్యను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని ప్రవేశపెడుతూ సంఘటనకు సంబందించిన వివరాలను డిఎస్పీ వెల్లడించారు.ఆయన కథనం ప్రకారం కమలాపూర్ గ్రామానికి చెందిన పులి పద్మ కుటుంబానికి,పులి గంగన్న కుటుంబానికి మద్య కొంత కాలం నుండి భూ సరిహద్దు విషయంలో గొడవలు కొనసాగుతున్నాయి.కాగా ఈనెల 26న పులి గంగన్న అదే గ్రామంలో నిర్వహించిన కాటమయ్య పండుగకు వెళ్లగా,తన ఇంట్లో ఎవరు లేని సమయంలో గంగన్న భార్య పులి రేణ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.గంగన్న పండుగ కార్యక్రమం నుండి ఇంటికి తిరిగి రాగా,తన భార్య శవాన్ని చూసి తన భార్య చావుకు కారణం పులి పద్మ అని అనుమానంతో ఆవేశానికి గురయ్యాడు.దాంతో పద్మను చంపాలని భావించి పదునైన ఉలిని వెంట తీసుకెల్లి పద్మ ఇంటికి వెళ్లాడు.ఇంట్లో ఒంటరిగా ఉన్న పద్మపై ఉలితో విచక్షణారహితంగా దాడి చేశాడు.దాంతో పద్మ అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలు భర్త పులి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా,విచారణ అనంతరం గంగయ్యను అదుపులో తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.డిఎస్పీ వెంట స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి,ఎస్సై ఉదయ్‌కుమార్,పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

## రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

### జిల్లా రైతు నాయకుల డిమాండ్



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

గత కెసిఆర్ ప్రభుత్వం 2019 ఫిబ్రవరీ 25వ తేదినా చెరుకు ఫ్యాక్టరీ పునరుద్దరణ చేయాలని కోరుతూ జిల్లా ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు శాంతియుతంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దాదాపు 5000 మంది రైతులతో శాంతియుతంగా నిరసన తెలపడం జరిగింది.కానీ జిల్లా వ్యాప్తంగా 5000 మంది రైతులు పాల్గొంటే కక్షపూరితంగా 15 మంది రైతులపై అప్పటి ప్రభుత్వం రైతులపై అక్రమ కేసులు బనాయించి కోర్టు చుట్టూ తిప్పడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు.వ్యవసాయంపై ఆధారపడే రైతులం పశువులు,పంటలను వదిలి కోర్టు చుట్టూ తిరగడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా గత ప్రభుత్వం మా రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే రద్దుచేసి రైతులకు న్యాయం చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం పరిచారు.ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ రైతుల సమస్యలపై శాంతియుతంగా 2019 ఫిబ్రవరీ 25 రోజున రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన తెలిపి అధికారులను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు వెల్లినారు.కానీ గత ప్రభుత్వం రైతులపై కక్షగట్టి,ఉక్కు పాదం మోపి కొంతమంది రైతులపై కావాలని అక్రమ కేసులు పెట్టి నానా ఇబ్బందులు గురిచేసింది.ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్‌పార్టీ ప్రజాపాలన రైతు శ్రేయస్సు కోరేప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్త పరిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,ఎం.రాంరెడ్డి,బి.మల్లయ్య,తీపిరెడ్డి రత్నాకర్‌రెడ్డి,నోముల గోపాల్‌రెడ్డి,మందల గోపాల్‌రెడ్డి,రాజేంధర్‌రెడ్డి,ఎం.మల్లేశం,తదితరులు రైతులు పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాలకు హాజరైన వొడితల ప్రణవ్



**కమలాపూర్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ గురువారం కమలాపూర్ మండలంలో పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కమలాపూర్ మండలంలోని గూనిపర్తి గ్రామంలో బుర్ర రాజు స్రవంతి, శ్రీరాములపల్లి గ్రామంలో మేకల రాజు, సోదరి మేకల అనూష రమేష్, కమలాపూర్ లో శనిగరపు రవీందర్, కుమార్తె శనిగరపు శరణ్య దుర్గ ప్రసాద్, ఉమా మహేశ్వర గార్డెన్స్‌లో తిప్పరపు శ్రీనివాస్, కుమార్తె రచన సాయికృష్ణ వివాహలకు వొడితల ప్రణవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన బిజెపి నాయకులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండల బిజెపి నాయకులు గురువారం బిజెపి పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం గూటికి చేరారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల బిజెపి నాయకులు దొగ్గల భాస్కర్, పుల్లూరు సంపత్, కనకం కుమార్, రెంటాల కిరణ్, కొల్లూరు మురళి, నిశాంత్, రాజు, బోయిని వాసు, రాజేందర్, బాబు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రణవ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మొలుగూరి సదయ్య, పుల్లూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపులోని కోదండ రామాలయంలో గురువారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా జీవన్‌రెడ్డి ధరూర్ శ్రీకోదండ రామాలయంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధ్యక్ష, పాలకవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి జీవన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT : HYDERABAD**

**E.P.No. 2130 of 2019**
**IN**
**ABR No. 170 of 2018**

Between:
**M/s. Aasritha Chit Fund (P) Limited** ...**Decree Holder**
AND
**D. Ravinder & Others** ...**Judgement Debtor**

To,
**JD. No.2: P. Shankar,** S/o P. Mallaiah, Emp No.02297344, Occ: Gen-Mazdoor, Section-Surface, O/o The Singareni Collieries Co. Ltd, BPA-Mandamarri Area, Manchiryala, Telangana State.
**JD. No.4: G. Rajaiah,** S/o G. Bheemaiah, Occ: Trammer, Emp No.02625806, O/o The Singareni Collieries Co. Ltd, BPA-Srirampur Area, Manchiryala, Telangana State.

Please take notice that the above named decree holder filed the above execution petition against you for Execution of award in ABR. No.2130 of 2019 for you salary attachment. You are hereby directed by the Hon'ble court to appear before the above said court on **16.04.2024 at 10.30 a.m.** to show cause why execution should not be granted, otherwise the matter will be heard on your absence.

(BY ORDER OF THE COURT)
**Sd/- K. JAYAPAL, Advocate**
H.No.5-78/59/A/1, Plot No.124, Sri Venkateshwara Colony, Gowrelli Road, Kuntlur, Ranga Reddy Dist: 501 505, **Cell No.8520836275**
**Counsel for Decree Holder**

కోరుట్ల వార్త

# ఆర్టీసి బస్సులో ప్రయాణికుడికి అస్వస్థత

**జనం మధ్యలో శ్వాస అందక గుండెపోటుతో మృతి**

**మెటుపల్లి, మార్చి28, ప్రభాతవార్త:-**

ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తూ ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురై గుండెపోటుతో మరణించిన సంఘటన మెటుపల్లిలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే హుజురాబాద్‌కు చెందిన బోగం సామయ్య అనే ప్రయాణికుడు హుజురాబాద్ నుంచి నిజామాబాద్‌కు హుజురాబాద్ డిపో బస్సులో ప్రయాణిస్తున్నాడు కాగా మెట్‌పల్లి వద్దకు బస్సు చేరుకోగానే మూత్రానికి అని బస్సు నుండి దిగి మళ్లీ బస్సు ఎక్కి తన సీటు వద్దకు వెళ్లే క్రమంలో శ్వాస సిబ్బందితో గుండెపోటు వచ్చి అక్కడికక్కడే కుప్పకూలాడు. ప్రయాణికులు వెంటనే 108కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది సామయ్యను అంబులెన్స్‌లో ఎక్కించి సిపిఆర్ చేసి ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందాడు. బస్సులో అధికంగా ప్రయాణికులు ఉండడంతో శ్వాస సిబ్బందితో గుండెపోటు వచ్చి ఉంటుందని ప్రయాణికులు వాపోయారు. ఈ సందర్భంగా ఇదే బస్సులో ప్రయాణించిన ఓ మహిళ మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణం తీసివేయాలని బస్‌లు సరిగా



నడవకపోవడం వల్ల బస్‌లలో అధిక రద్దీతో మా కళ్లముందే నిండు ప్రాణం పోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## చిన్నమెట్‌పల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

ఈనెల 15 నుండి ఏప్రిల్ 15 వరకు నిర్వహింస్తున్న పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో 260 పాడి గేదెలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మాట్లాడుతూ గాలికుంటి వ్యాధి పశువులకు వ్యాప్తి చెంది అధిక జ్వరంతో పాటు కాలు డెక్కల మధ్యన నోటిలో పుండ్లు ఏర్పడి సోంగ కారుతూ నిరసించి పశువులు చనిపోయే అవకాశాలున్నాయి పాల ఉత్పత్తి తగ్గి పాడి రైతులు పాల దిగుబడి నష్టపోయే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు పాడి గేదెలకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ స్పెషల్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ జి. బక్కయ్య, ఎల్ఎస్ఎ యశ్వంత్, పాడి రైతులు పాల్గొన్నారు.

## గడ్డం వంశీకృష్ణకు స్వాగతం



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొందుకు రాగా కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనస్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కొంతం రాజం, ఉపాధ్యక్షుడు నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, నాయకులు మ్యాకల నర్సయ్య, నేమూరి భూమయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి సన్మానం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టభద్రుల ఎమె ్మల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డికి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయన స్వగృహంలో ఇందిరాభవన్‌లో బోకె ఇచ్చి సన్మానించారు. ఆయన వెంట నాయకులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, సత్యనారాయణ, మహిపాల్‌రెడ్డి తదితరులున్నారు.

## దహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతి అవరణలో పంచాయితి రాజ్ సీఎస్ అదేశాల మేరకు ఎంపీఓ నీరజ చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రోజు రోజుకు పెరిగిపోతున్న ఎండలకు గ్రామంలోని ప్రజలకు చిరు వ్యాపారులకు దహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేశామన్నారు. చలి వేంద్రం ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి నవీన్, గ్రామ పంచాయతి సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు రాజమణి, మంజుల, విమల, కాళేశ్వరి, శైలజ, సుమతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన 11వ వార్డు కౌన్సిలర్ సునీతరాజశేఖర్



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీతరాజశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సునీతరాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్గి గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, ఉపాధ్యక్షుడు నయీం, నాయకులు బోయినిపల్లి సత్యంరావు, ఎంబేరి నాగభూషణం, సత్యనారాయణ, నర్సయ్య, ఆడెపు మధు, శీలం వేణుగోపాల్, సోగ్రాబీ, నేమూరి భూమయ్య, రంజిత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్‌రావు

**కోరుట్ల, ప్రభాతవార్త**

బార్ అసోసియేషన్ కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఎన్నికల్లో అధ్యక్షునిగా తన్నీరు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులుగా తోట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా రాచకొండ రోజ, కోశాధికారిగా చిలువేరి రాజశేఖర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా కస్తూరీ రమేష్, కొంపెల్లి సురేష్, లేడీ రిప్రజెంటీవ్‌గా చాప వందన, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లోకిని శ్రావణ్య, దీపా, సయ్యద్ అనాసొద్దీన్, నరేందర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు మచ్చ వెంకటరమణమూర్తి, చెన్న విశ్వనాథం, సహాయ ఎన్నిక అధికారులు వొటారికారి శ్రీనివాస్, సంగ విజయసాయిలు తెలిపారు. ఏప్రిల్ 1న ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందన్నారు.

## ఎల్ఎఫ్ఎస్‌లో ఘనంగా ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ప్లే స్కూల్‌లో వార్షికోత ్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దిలీప్‌రావు మాట్లాడుతూ పిల్లలను సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, పిల్లలు సెల్‌ఫోన్ వాడకం వల్ల కలిగే నష్టాలు, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచాలని పిల్లల పట్ల తల్లిద ండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం కరస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్లే వే మెతడ్‌లో పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యంతో ప్లే స్కూల్ ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, తుమ్మనపల్లి చంద్రప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ లైన్‌మెన్‌కు తీవ్ర గాయాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని అన్నారం గ్రామంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్‌మెన్ గౌటీ బాలకృష్ణ ప్రమాదవశాత్తు స్తంభం పైనుండి పడి తీవ్ర గాయాలైనట్లు గురువారం స్థానికులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ మండల కేంద్రంలో 33/11 కెవి లైన్ జంపర్లు రిపేరు చేస్తుండగా ఇండక్షన్ రావడంతో బాలకృష్ణ పైనుండి కింద పడ్డాడు. దీంతో వెన్నుపూస భాగం విరిగినట్లు తెలిపారు. స్థానికులు, తోటి ఉద్యోగులు వెంటనే కరీంనగర్‌లోనే ఆపోలో రీచ్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బాలకృష్ణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఇంటివద్దే ఓటు-వృద్దులకు వెసులుబాటు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా వృద్దులకు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే వెసులుబాటు కేంద్ర ఎన్నికల సంఘం అందు బాటులోకి తెచ్చిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులెవరు? ఎలా ధరఖాస్తు చేసుకోవాలి?, అనే విధానంపై ఆ వృద్దుల, దివ్యాంగులకు పూర్తిసమాచారం తెలంవ్ృతాంన్నటన్ల పేర్కొన్నారు. 85 ఏళ్ల పైబడిన వృద్దులు, 40 శాతానికి పైగా అంగ వైకల్యం ఉన్నవారు ఇంటి నుంచే ఓటు వేసే వీలుంది. పోలింగ్ అధికారులు ఓటర్ ఇంటి వద్దకే వచ్చి ఓటు వేయించుకుంటారు. నిబంద నలకు అను గుణంగా ఓ కంపార్ట్ మెంట్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ తెస్తారు. ధరఖాస్తు ఇలా ఇంటి నుంచే ఓటేసే వెసులుబాటును ఉపయోగించుకునే వారు ఫారం 12డీ నింపి రిటర్నింగ్ అధికారికి గాని, సహాయ రిటర్నింగ్ అధికారికి గాని, సహాయ రిటర్నింగ్ అధికారికి గాని ధరఖాస్తు చేసుకోవాలి. ధరఖాస్తు దారు తమ పూర్తి చిరునామా, సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ పొందుపరచాలి. ధరఖాస్తు అందుకున్న తర్వాత సంబంధించిన ధరఖాస్తుదారు ఇంటికి బూత్ స్థాయి అధికారులు వెల్లుతారు. అర్హతలను బట్టి ఇంటి నుంచే ఓటు సౌకర్యం కల్పించాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. అర్హత ఉంటే ధరఖాస్తుదారు ఇంటికే వెళ్లి ఓటు వేయిస్తారు. రహస్య ఓటింగ్ లాగే అన్ని చర్యలు తీసుకుంటారని, ఎన్నికల కమిషన్ కల్పించిన ఈ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలని 85 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజెన్లకు 40 శాతానికి పైగా ఉన్న అంగవైకల్యం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# శిలా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



శ్రీ అభయాంజనేయస్వామి శిలా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో గురువారం రోజున కార్యక్రమాలు, బ్రహ్మశ్రీ గుగ్గిళ్ల పురు షోత్తంచార్యులు సిపెల్లి బ్రహ్మచార్యులు, దేవాలయ అర్చకుడు బ్రహ్మశ్రీ ఉట్నూరు గణేష్‌చారి, వేద మంత్రాలతో ఉదయం ఐదు గంటల నుండి, సుప్రభాతం, మంగళ వాయిద్యం స్వస్తివాచనములతో తోరణములు కట్టుట, గ్రామ దేవతలను పూజించుట, తీర్థనాయనం, యజ్ఞ శాల ప్రవేశం, శ్రీరామ పతకావిష్కరణ, విశ్వకేశవ గణపతి పూజ, పుణ్యవచనం, యజ్ఞోపవీత ధారణ, ప్రతిష్ట ఆవరణలు, పంచగ వ్యాప్రాసన, అఖండ దీపారాధన, మంట పారాధనలు, అగ్ని ప్రతిష్ట, యంత్ర పూజలు, హోమములు, మహనీవేదన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ పూజలో పాల్గొన వారు, న్యాతరి మల్లేశం, మల్లేశ్వరి, గోనె గంగారెడ్డి, లక్ష్మి, తూకుంట్ల తిరుపతి రావు మాదేవి, మాసిపెద్ది నారాయణరావు దంపతులు, గోనె చంద్రారెడ్డి లావణ్య, గాజుల శివలింగం దంపతులు, నాగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సత్తవ్వ, గోనె మాధవరెడ్డిరాజవ్వలు పాల్గొన్నారు. అనంతరం 4 గంటల నుండి మూర్తి యంత్రములకు పూజలు, సముద్ర నదుల పర్వత గోరతశాల, అశ్వశాల మృత్తికచే స్నపనం, గోమయ స్నానం, భస్మస్నానం, క్షీర స్నానం, శుద్ధోదక స్నానం, పూజలు హోమములు సహస్ర నామ యంత్ర పూజలు, వేదన, మంత్రపుష్పం, బలిహరణ, తీర్థప్రసాదం వితరణ, సాయంత్రం 8 గంటలకు మాతలచే గౌరీ కుంకుమార్చన సాంస్కృతిక కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరిగినవి.

# జగిత్యాల వార్త

జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల, భీమారం

## జగిత్యాల క్లబ్ కార్యదర్శికి సన్మానం



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

న్యాయవాది, డాక్యూమెంట్ రైటర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పుప్పాల అశోక్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో జగిత్యాల క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా జగిత్యాల సీనియర్ డాక్యుమెంట్ రైటర్లు పలువురు అభినందించి శాలువాతో సత్కరించారు. పట్టణంలోని ఐఎంఏ భవన్ వద్ద అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుట్టు రమేష్, న్యాయవాది దామోదర్‌రెడ్డి, శంకర్‌రావు, మోహన్‌రావు, కడలి, రాజశేఖర్, రాజారాం, చెట్టె శ్రీధర్, చిట్ల రవి, ప్రవీణ్, వొడ్డెపల్లి రవి, వినీల్, డి. శ్రీనివాస్, హాబీబ్, షబ్బీర్ పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామంలో నీరు అందక ఎండిన పంట పొలాలను గురువారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సురేందర్, ఎంపిటిసి సుధాకర్, మాజీ సర్పంచ్ ఢిల్లీ రామారావు, మాజీ ఎంపిటిసిలు సాయిలు, నరసింహారెడ్డి, యూత్ అధ్యక్షులు మధన్, యూత్ నాయకులు మహేష్, శేఖర్, రైతులు లచ్చయ్య, వెంకటి, రాయనర్సు, అఖిల్, మల్లేష్, నర్సింహం, గంగయ్య, రైతులు గాడిపల్లి వెంకటేష్, బోదాసు నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దక్షిణ, ఉత్తర దిగ్యాత్రలు

మంగళ హారతులతో స్వామి వారికి ఘన స్వాగతం



ధర్మపురి, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దక్షిణ, ఉత్తర దిగ్యాత్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిపై ఆశీనులను చేసి, పూలమాలలతో స్వామివారిని అలంకరించి అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దక్షిణ దిగ్యాత్రలో భాగంగా దేవాలయం నుండి స్వామివారిని మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకెళ్లారు. ఊరేగింపు సమయంలో మహిళలు స్వామివారికి మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. స్వామివారు పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లగా పోలీస్ అధికారులు స్టేషన్‌లోకి ఘనస్వాగతం పలికారు. పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మరోసారి పూజలు చేసి, ఊరేగింపుగా ఉత్తరం వైపు గల వాగు వద్దకు తీసుకువెళ్లి ఏర్పాటుచేసిన వేదికపై ఆశీనులను చేసి పూజలు నిర్వహించి, అక్కడి నుండి స్వామివారిని ఆలయానికి తీసుకువచ్చారు. సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్‌కుమార్, దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, స్థానిక ప్రజాప్రతి నిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న యువకుల అరెస్టు

900 గ్రాముల గంజాయి స్వాధీనం

గంజాయి అక్రమంగా తరలించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు

జగిత్యాల డిఎస్పీ రఘుచందర్

పెగడపల్లి, ప్రభాతవార్త :

గంజాయి తరలిస్తున్న యువకులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో జగిత్యాల డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమంగా తరలిస్తున్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండయ్య పల్లె గ్రామానికి చెందిన ఇడుగునూరి వంశీకృష్ణ, మరొక మైనర్ బాలుని పట్టుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం పెగడపల్లి నంది చౌరస్తాలో పెగడపల్లి ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు అనుమానస్పద వ్యక్తులు కనిపించడంతో వారిని విచారించగా వారి వద్ద ఉన్న బ్యాగు తనిఖీ చేయగా 900 గ్రాముల గంజాయి ఉన్నదన్నారు. వారిని విచారించగా గత రెండు సంవత్సరాల నుండి గంజాయి వ్యాపారం చేస్తున్నామని అదిలాబాద్‌లోని ఇంద్రవెల్లి పరిసర గ్రామాల్లోగుర్తు తెలియని వ్యక్తుల నుండి గంజాయి కొనుగోలు చేసి గంగాధర, పెగడపల్లి, మండలాల పరిసర గ్రామాల్లో గంజాయి అవసరం ఉన్న వ్యక్తులకు, లేబర్‌లకు, యువకులకు విక్రయిస్తున్నామని తెలిపారన్నారు. వారి వద్ద నుండి రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం, రూ. 22,500 విలువ చేసే 900 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి రవాణాచేస్తున్న వ్యక్తులను చాకచాక్యంగా వ్యవహరించి పట్టుకున్న పెగడపల్లి ఎస్సై రామకృష్ణను, పోలీస్ సిబ్బందిని జగిత్యాల ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారన్నారు. ఈ సమావేశంలో మల్యాల సిఐ రవి, ఎస్సై రామకృష్ణ, ఎస్సై సత్తయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## జాబితాపూర్‌లో ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో గురువారం నక్క వారి ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం ఎత్తి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నక్క వారి కుటుంబ సభ్యులు యువతి, యువకులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డిని బారీ మెజార్టితో గెలిపించాలి

-పార్టీ సీనియర్ నాయకుడు

**హనుమాన్లు యాదవ్**

మెటుపల్లి అర్భన్, మార్చి 28, ప్రభాతవార్త:-

నిజామాబాద్ లోక్‌సభ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నియమితులైన తాటిపర్తి జీవన్ రెడ్డికి కోరుట్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆదేశాల మేరకు గురువారం మెటుపల్లి పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ళ హనుమాన్ యాదవ్ మాట్లాడారు. ఒక సాదారణ రైతు కుటుంబం నుండి వచ్చిన జీవన్ ర ఎడ్డి రాజకీయ రంగంలో అంచలంచలుగా ఎదిగి, కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎన్నో పదవులు అలంకరించి ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. మాజీ మంత్రిగా, మచ్చలేని పార్టీ సీనియర్ నాయకుడిగా ఆయన సేవలను గుర్తించిన పార్టీ అదిష్టానం..పార్లమెంట్ లోక్‌సభ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంతో, కోరుట్ల నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ ఇచ్చి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు. రైతు వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ లోక్‌సభ పరిదిలో రైతు సంక్షోభ ప్రాంతంగా పేరుగాంచిన మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం లాంటి సమస్యలతో పాటు రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం గత పది ఏళ్ళుగా గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం శాసనమండలిలో, వివిధ వేదికలపై వారి గొంతులో గొంతుకగా పోరాటం చేసిన టి జీవన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో గల్ఫ్ కార్మికుల ఓటు కీలకంగా మారనుందని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి పల్లెతో అనుబంధమున తమకు గల్ఫ్ కార్మికుల ఓట్లతో పాటు రైతులు, బడుగు బలహీన వర్గాల ఓట్లను తమకు అనుకూలంగా మలుచుకొని, టీ జీవన్ రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సురభి అశోక్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఫిషరీష్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంతి హరి కుమార్, నాయకులు దొనోజు వెంకటేష్, చిదుగు కృష్ణ, బత్తుల ప్రసాద్, తాండ నరసయ్య, బర్ల వంశీ, అంబటి హనుమంత రెడ్డి, సంగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## దంపతులకు ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో రాపెల్లీ రేణుకశ్రీనివాస్ దంపతుల కూతురు సాత్విక వివాహానికి గురువారం కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె, మట్టెలను పోచంపల్లి ఎంపీఐ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వేతన కార్యదర్శి తిరుమలేష్, డైరెక్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ సభ్యులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

పచ్చునూర్‌లో కేంద్ర బలగాలతో కవాతు

మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్



మానకొండూర్, ప్రభాతవార్త :

వచ్చే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ అన్నారు. గురువారం మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామంలో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో పచ్చునూర్ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని, అలాగే రానున్న పార్లమెంటు ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు పోలీసు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జాగ్రత్తగా ప్రజలు ఉండాలని తెలిపారు. ఎక్కడైన సమస్యత్మాక సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీస్ ఉన్నత అధికారులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కవాతులో సీఐ ఎస్ఎఫ్ ఏఎస్సైలు ఉపేంద్రసింగ్, ఆర్‌కే సాని, కానిస్టేబుల్ రామయ్య, స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత టీకాలు




మెటుపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:-

మెటుపల్లి మండలంలోని చౌలమద్ధి గ్రామ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఇఫ్కో ఆద్వర్యంలో పశువులకు గురువారం ఉచిత టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇఫ్కో జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ శ్రీదర్ వ్యవసాయంలో పాడిపంటల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిఏసిఎస్ చైర్మన్ తీగల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డిలు రసాయనిక ఎరువులు వాడడం తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. మండల పశువైద్య అధికారి డాక్టర్ మనీషా, డాక్టర్ రవీందర్‌లు పశువులు, కోళ్ళకు సోకే ముఖ్యమైన వ్యాధా తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మురళి, రమ, చిరంజన్, దిలీప్, మోహన్, రైతులు పాల్గొన్నారు.

## టీకేఫ్‌లో సరదాగా మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి



రుద్రంగి, మార్చి 28, ప్రభాతవార్త:-

రుద్రంగి మండల కేంద్రంలోని టీ కేఫ్‌లో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం టీ తాగుతూ సరదాగా గడిపారు. వేములవాడలో రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్ నూతన గృహ ప్రవేశానికి హాజరై తిరిగి బాల్కొండ వెళ్తుండగా మండల కేంద్రంలోని టీ కేఫ్‌లో ఆగి రుద్రంగి, మానాల కార్యకర్తలతో సరదాగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మర్కఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అద్యక్షుడు దేగావత్ తిరుపతి, మానాల పీఎసీఎస్ చైర్మన్ ఏలేటి చిన్నరెడ్డి, కమ్మర్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ బాధనవేణి రాజారాం, నాయకులు మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, చెప్యాల గణేష్, కాదాసు లక్ష్మన్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## బస్ స్టాండ్‌లో సౌకర్యాల లేమి.. మండుటెండలో ప్రయాణికులు..!



మెటుపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:-

ఆర్టీసీ బల్‌లలో రద్దీ పెరగడంతో బస్‌స్టాండ్‌లో ప్రయాణికులతో కిటకిట లాడుతున్నాయి. దీంతో మెటుపల్లి బస్‌స్టాండ్‌లో నిలబడే చోటు లేకపోవడంతో మండుటెండలో ప్రయాణికులు బస్‌ల కోసం వేచి చూస్తున్న పై దృశ్యం గురువారం చోటుచేసుకుంది. మహిళలకు ఆర్టీసీ బస్‌లలో ఉచిత ప్రయాణం కల్పించిన నాటి నుండి బస్‌లలో రద్దీ పెరిగి..బస్ ట్రిప్పులు తగ్గించారని ప్రయాణికులు వాపోతున్నారు. కనీసం ఆర్టీసీ అదికారులు బస్ స్టాండ్‌లలో నీడ పట్టున ఉండటానికి సౌకర్యాలు కల్పించకపోవడం అదికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందిపై చిత్రం. ఇకనైనా అదికారులు స్పందించి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీనృసింహస్వామి రథోత్సవం



మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామంలోని శ్రీశ్రీలక్ష్మీనృసింహస్వామి చతుర్థ నాల్గవ వార్షిక అధ్యయన బ్రహోత్సవాలలో భాగంగా గురువారం ఆలయ అర్చకులు ధర్మపురి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేవాలయంలో సుప్రభాతసేవ, నిత్య ప్రబోధ, తీర్థప్రసాదగోష్టి, నిత్యారాధన, నిత్యహవనం, బలిహారణం, ఆరగింపు, ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవంలో భాగంగా స్వామివారిని రంగురంగుల పువ్వులతో అలంకరించిన రథంలో ఏర్పాటు చేసి స్వామివారిని ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. బ్రహోత్సవాలలో భాగంగా భక్తుల కోసం అన్నదానం కార్యక్రమాన్ని రొంటాల జమున లక్ష్మారెడ్డి దంపతులు నిర్వహించారు. బ్రహ్మోత్స వాలను తిలకించేందుకు వచ్చిన భక్తులతో ఆలయమంతా కిటకిటలాండింది. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## మార్చి 30న ఓదెల మల్లన్న హుండీ లెక్కింపు

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయం హుండీ లెక్కింపు ఈనెల 30న శనివారం ఉదయం 9 గంటలకు లెక్కింపు మొదలవుతుందని, ఆసక్తి గల ప్రజలు, భక్తులు లెక్కింపులో పాల్గొనాలని ఆలయ ఈవో బి. సదయ్య తెలిపారు.

రాజన్న సిరిసిల్ల వార్త

సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

# వివాహ శుభకార్యలలో పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలో పలు వివాహ వేడుకలలో మాజి మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటిఅర్ హాజరయ్యారు. గురువారం కే కన్వెన్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్తల నరేష్ వివాహంలో పాల్గొని వదువరులను అశీర్వదించారు. తెలంగాణ భవనంలో పార్టీ నాయకుడు అక్కనపల్లి రాజయ్య లక్ష్మి కుమారిడికి వివాహంలో నూతన వదువరులను అశీర్వదించారు. సాయి మణికంఠలో జరుగుతున్న మున్సిపల్‌వైస్ చైర్మన్ కుమారుడి వివహంలో నూతన వదువరులను అశీర్వదించారు. బల్యాల శ్రీకాంత్ హరిక నూతన వదువరులను ఎమ్మెల్యే అశిర్వదించారు. వీరి వెంట నాస్కాబ్ చైర్మన్ కోందురి రవీందర్, మాజి జడ్పి చైర్‌పర్సన్ తుల ఉమ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, బోల్లి రామ్మోన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



**– బిఆర్ఎస్ నాయకుడిని పరమర్శించిన కేటిఆర్**

పట్టణంలోని 33వార్డు చెందిన ముడం సాయికుమార్ స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ పరమర్శించారు. అనంతరం ప్రస్తుత అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు పంపిస్తామని ధైర్య నింపి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. వీరి వెంట నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, మాజి జడ్పి చైర్‌పర్సన్ తుల ఉమా, చీటి నర్సింగరావు, గుడూరి ప్రవిణ్, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

**–ఇఫ్తార్ విందులో పాల్గొన్న కేటిఅర్**

సిరిసిల్ల పట్టణంలోని గురువారం షాదిఖానలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కేటిఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ మాజి సిఎం మైనార్టి సంక్షేమ ద్యేయంగా కృషి చేసిందని అన్నారు. మైనార్టి సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి వినద్ కుమార్, సత్తర్ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ షీ టీం



**-అకతాయిల పట్ల నిర్భయంగా ఫిర్యాదు చేయాలి**

**-మహిళలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొవాలి**

**-షీ టీఎం ఏఎస్సై ప్రమీల**


కోనరావుపేట, ప్రభాతవార్త:

మహిళలు, యువతుల, బాలికలకు రక్షణగా షీ టీమ్స్‌లు ఉన్నాయని, ఏదైనా సమస్య ఎదరైతే వెంటనే తమను సంప్రదించాలని షీ టీఎం ఏఎస్సై ప్రమీల సూచించారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, శివంగాళపల్లిలోని ప్రాథమికొన్నత పాఠశాలలో షీ టీం విద్యార్థులకు అవగహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై ప్రమీల మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు అన్యాయాలు గురైనప్పుడు భయపడోద్దనీ, ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీంకు ఫిర్యాదు చేయాలని, అప్పుడే నిందితుల పై కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. కళాశాల, పాఠశాలలో విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లాంటి వాటికి గురైనప్పుడు, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైతే వెంటనే తమను సంప్రదించాలన్నారు. మహిళలు లైంగిక వేధింపులకు పాల్పడిన, ఇబ్బందులకు గురి చేసిన వెంటనే షీ టీంకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలన్నారు. సోషల్ మీడియా పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తి గత ఫోటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తి గత భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే 8712656425 ఫోన్ నెంబర్‌కు, లేదా 100కు డయల్ చేసి సమాచారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ కానిస్టేబుళ్లు ప్రియాంక, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేటి నుండి గంగాభవాని ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

*త్రిపురారం, 28మార్చి, ప్రభాతవార్త:*

మండలంలోని రాజేంద్ర నగర్, అల్వాల్‌పాడు గ్రామాలలో యాదవుల ఆరాధ్య దైవం గంగాభవాని అమ్మవారి నూతన దేవాలయ విగ్రహప్రతిష్టాన మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 29 నుండి ఎప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి యాదవ సంఘం సభ్యులు తెలిపారు. గురువారం స్థానికంగా ఆలయ నిర్మాణ దాత, అల్వాల్‌పాడ్ తాజా మాజి సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్, జానకి దంపతుల, సోదరుల సహకారంతో నిర్మించిన ఈ ఆలయంలొ పోతురాజు విమాన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ కొంకపాక రాధా కృష్ణమూర్తి పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోఛ్చరణల మద్య కార్యక్రమం ప్రారంభం శుక్రవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షా బంధనం, దీక్షాధారణ, వాస్తు , క్షేత్రపాలక నవగ్రహ, చతుషష్టిచ ప్రధాన హోమాలు, తదితర పూజా కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ



నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం

*మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త*

మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిపాటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో అతని ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపుదాసు మహేష్‌గౌడ్ అతన్ని పరామరి ్శంచి ఆరోగ్య వివరాలు తెలుసుకొని ఆర్థిక సహాయం ఆయన వెంట కరె ్న వెంకటేశ్వర్లు, నందిపాటి చంద్రయ్య, కస్తాల గోపయ్య, వల్లపుదాసు జోషు, కాశి పాల్గొన్నారు.



# నేరస్తులకు శిక్ష పడేలా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి

**–జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




పోలీసు స్టేషన్‌లలో నమోదు అయిన ప్రతి కేసులో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్ ప్రతి అంశాన్ని కూలంకషంగా పరిశోధన చేయాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పోలిసు అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలో క్వాలిటి ఇన్వెస్టిగేషన్ వివిధ అంశాలపై ఒక్క రోజు శిక్షణలో అధికారులకు సిబ్బందికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పోలీస్ స్టేషనన యొక్క పనితీరు రిసెప్షనిస్ట్, రైటర్, టెక్ టీమ్ రైటర్స్ స్టేషన్ హౌస్ అఫీసర్‌పై అధారపడి ఉంటుందని అన్నారు. సేష్టన్‌కు వచ్చిన బాధితుల నుండి స్వీకరించిన పిర్యాదు మొదలు కేసు నమోదు అన్‌లైన్‌లో, చార్జ్ షీట్ వరకు సమన్వయం కలిగి ఉండాలని అన్నారు. ప్రతి విషయాన్ని కూలకషంగా పరిశోదన చేసి ఫైనల్ చేసి కోర్టులో నిందుతులకు శిక్షలు పడే విధంగా అధికారులు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలన్నారు. పోక్స్, ఎస్సి, ఎస్టి, గ్రేవ్ కేసులలో క్రైమ్ అగైనెస్ట్ ఉమోన్ కేసులలో గంజాయి, మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రోసిజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని అన్నారు. ప్రతి కేసు విచారణలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని పకడ్బందిగా విచారణ చేపట్టాలని నిందులకి శిక్షలు పడేలా చేయాలని అధికారులకు అదేశించారు. ఈ సమావేశంలో ట్రైని ఎస్పి రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పి చంద్రయ్య, సిఐ రఘుపతి, సదన్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు పెంచాలి

**రీజనల్ జాయింట్ డైరెక్టర్ యాదగిరి**

*మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త*

ప్రధానమంత్రి ఉచ్చత్ సర్వశిక్ష అభియాన్ పథకం కింద ప్రత్యేక నిధులు పొందిన కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రాధాన్యత పెంచేలా విద్యార్థుల నమోదును పెంచాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.యాదగిరి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాలను అయన సందర్శించి మాట్లాడారు. పథకం కింద రూ.5కోట్ల నిధులతో అధునాతన సౌకర్యాలతో కళాశాల కొత్త భవనం నిర్మించనుననట్లు పేర్కొన్నారు. అనంతరం డైరెక్టర్ యాదగిరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిక్షమయ్య, నోడల్ అఫీసర్ రామిరెడ్డి, ఎన్‌సిసి కో-అర్డినేటర్ నర్సింగ్ కోటయ్య, బోధన సిబ్బంది తదిరతులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 28 ప్రభాతవార్త*

పేద, బడుగు, బలహీనవరా ్గల విద్యార్థుల కోసం 2012నుండి అనేక పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్న అంబేద ్కర్ ఆశయసాధన కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బి.సైదానాయక్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో అంబేద ్కర్ ఆశయసాధన కేంద్రం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్, టిఎస్ ఆర్టీసి ప్రవేశానికి అందిస్తున్న ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రభాకర్‌రావు, నందిపాటి సైదులు, కస్తాల సునీల్‌కుమార్, దేవుడు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, శేషగిరి, ప్రసాద్, దీనారాణి, శేఖర్, నాగేశ్వరరావు, శ్రీకాంత్, మున్నీబేగం, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు లేక ఎండిపోతున్న పంటలు





**- ఆందోళనలో రైతులు**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టపడి వేసిన పంటలు చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక ఎండిపోతున్న పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో జూన్లో 5.4 సెంటీమీటర్ల వర్షపాతం జూలై లో 68.7,ఆగస్టులో 5.9,సెప్టెంబర్‌లో 22.0,అక్టోబర్లో జీరో పాయింట్ జీరో నవంబర్లో జీరో పాయింట్ వన్ డిసెంబర్‌లో 0.6 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావడంతో చెరువులు,కుంటలు నిండి పుష్కలంగా నీరు ఉన్నాయనే సంతోషంలో రైతులు పంటలు వేశారు. దీనికి తోడు ఎస్సారెస్పీ నీరు కూడా రావడంతో వేసిన పంటలు ఎండిపోకుండా పంటలు చేతికి వస్తాయనే ధీమాతో ఉన్న రైతులకు ఎండలు ముదిరి భూగర్భ జలాలు ఎండిపోవడంతో చెరువులలో కుంటలలో నీరు అడుగంటుకుపోయి బావుల్లో నీళ్లు సరిపడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఆర్ఎస్పీ కాల్వలపై ఆధారపడి వేసిన పంటలు నీళ్లు అందగా ఎండిపోతున్నాయని రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఆరుగాలం కష్టపడి వేలల్లో పెట్టుపడి పెట్టి వేసిన పంటలు కళ్ళముందే ఎండిపోతున్న ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు ఉన్నారు. ఎస్సారెస్పీ కాలవ నీరు వారబంధి ప్రకారం వచ్చిన చివరి భూముల వరకు అందడం లేదని రాత్రి పగలు కాలవ వెంట తిరిగి తిరిగి వేసారి పోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఓట్ల కోసం వచ్చే నాయకులు రైతులకు సాగునీరు అందించి గుంట భూమి కూడా ఎండకుండా చూస్తామని హామీ ఇచ్చిన ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వాలు వేల కోట్లు వెచ్చించి ప్రాజెక్టులు నిర్మించిన క్షేత్రస్థాయిలో రైతుల పంటలకు నీళ్లు అందక ఎండిపోవడం ప్రభుత్వాల పనితీరుకు నిదర్శనం అని చెప్పొచ్చు ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి పంటలు పండే వరకు నీళ్లు ఇప్పించాలని మండల రైతులు కోరుతున్నారు.

## భ్రూణ హత్యలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు పక్కా కార్యాచరణ

**- లింగ నిర్ధారణ పిసిపిఎన్‌డిటి యాక్ట్‌పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అదనపుకలెక్టర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** మన సమాజంలో భ్రూణ హత్యలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ జె.అరుణశ్రీ ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు వైద్య అధికారులకు పిసిపిఎన్ డిటి యాక్ట్‌పై నిర్వహించిన వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని, అమ్మ కడుపు నుంచి వివక్షతకు గురవడం దారుణమని, సమాజంలో ప్రతి ఒక్కరూ లింగ వివక్షతకు వ్యతిరేకంగా కృషి చేయాలని అన్నారు. పిల్లల సంరక్షణ, పునరావాసం కోసం 1098, వృద్ధులకు సేవలు అందించడం కోసం 1456, దివ్యాంగుల కోసం 11326, స్వీప్ ప్రోగ్రాం కోసం 1950, సైబర్ క్రైమ్ బాధితుల కోసం 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే ఆ సమస్య పరిష్కారం అవుతుందని, ఈ నెంబర్లను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ దయా అరుణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ కృపాబాయ్, డిసిపివో ఫర్విన్, పెద్దపల్లి సిడిపిఓ కవిత, రామగుండం సిడిపిఓ జి.స్వరూప రాణి, మెడికల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదేశించారు. గురువారం సమీకృత కార్యాలయంలో వేసవి కాలంలో త్రాగు నీరు సరఫరా స్థితిగతులపై మండల స్థాయి,మున్సిపల్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగు నీటి సరఫరా పకడ్బందింగా ఉండేలా ప్రక్కా ప్రణాళికతో అధికారులు చర్యలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగు నీటి సరఫరా చేయవచ్చని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేయడంలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా నీటి సరఫరా చేసేందుకు ప్రత్యాయ్నాయ కార్యచరణ సిద్ధం చేసుకోవాలని స్థానికంగా ఉన్న నీటి ఉన్న నీటి వనరులు బావులను గుర్తిచాలని అన్నారు. బోరుబావులను మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ప్రత్యేక అభివృద్ది నిధులు కింద త్రాగు నీటి సరఫరా కోసం చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గ్రామలలో ఉన్న ప్రతి వార్డు మున్సిపల్ వార్డుల చివరి హ్యాబిటేషన్ వరకు త్రాగు నీటి పరిస్థితులపై మండల ప్రత్యేక అధికారులు మండల పంచాయితి అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు. వేసవిలో ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేపట్టాలని నీటి వృదను అరికట్టాలని నీటి లీకేజిలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పి సీఈవో ఉమారాణి, డిపివో వీర బుచ్చయ్య, ఈఈ జానకి, విజయ్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ఆధారాలు లేకుండా రూ. 50వేలు తరలిస్తే సీజ్ చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి - పెద్దమ్మ చెక్‌పోస్టు కలెక్టర్ అకస్మీక తనిఖీ**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదును తరలిస్తే సీజ్ చేయాలని, ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం అదనపు కలెక్టర్ పి. గౌతమితో కలిసి గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును కలెక్టర్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు పకడ్బందిగా చేపట్టాలని, విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా రూ. 50 వేలకు మించి నగదుకు సరైన పత్రాలు, ఆధారాలు లేకుండా తరలిస్తే సీజ్ చేయాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ గ్రహించి నిబంధనలు పాటించాలని కోరారు. తనిఖీలలో తహసీల్దార్ లగిశెట్టి భూపతి, ఈఈపీఆర్‌డి రాజశేఖర్‌లతో పాటు చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కమనీయం... శివపార్వతుల కల్యాణం

మొదటి పేజీ తరువాయి







స్వామివారిని, అమ్మవార్లను ఆలయ గెస్ట్‌హౌస్ ముందు ఏర్పాటు చేసిన కల్యాణ మంటపం వరకు మేళతాళాలతో ఎదుర్కొన్నారు. వరుని తరుపున ఆలయ ఈవో, వధువు తరుపున అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామని అన్నారు. ఆలయంలోని స్థానాచార్యులు అప్పాల భీమశంకర శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా కల్యాణ తంతు నిర్వహించారు. ఉదయం 10.50నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహుర్తానా ఆది దంపతుల కల్యాణం జరిగింది. దేవస్థానం తరుపున ఈవో కృష్ణ ప్రసాద్, మున్సిపల్ తరుపున కమిషనర్ అన్వేష్ కుమార్, కౌన్సెలర్లు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కల్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కల్యాణం జరుగుతుండగా శివపార్వతులు ఒకరికి ఒకరు జీలకర్ర బెల్లం పెట్టుకొని శివున్ని పరిణయమాడారు. కల్యాణం కాగానే శివపార్వతులు ఒకరినొకరు తలంబ్రాలను చల్లుకున్నారు. ఆది దంపతుల కల్యాణంతో వేములవాడ పట్టణంలోని ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. రాత్రి శరభ గజ్జల కార్యక్రమంతోపాటు బలిహరణ చేశారు. అనంతరం ఎనిమిది గంటలకు పెద్ద సేవలో పార్వతి రాజరాజేశ్వర స్వామివార్లను అందంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించారు. డీఎస్పీ నాగేంద్ర చారి, ఇన్‌ఛార్జి సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. కల్యాణంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని తరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వామివారిని దర్శించుకున్నారు.

## ఓసిపి 3ని సందర్శించిన డైరెక్టర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3ని డైరెక్టర్ ఇఅండ్ఎం సత్యనారాయణ రావు గురువారం సందర్శించారు. ఓసిపి3 గనిలోకి దిగి పని స్థలాలను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న నైట్ షిఫ్ట్ ఉద్యోగులను కలిసి మెరుగైన ఉత్పత్తి సాధించేందుకు ఉద్యోగులతో కలిసి మాట్లాడారు. వార్షిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో యంత్రాలను పూర్తి పనిగంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సూచించారు. వారి వెంట ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, అధికారులు విజయ్ కుమార్, రామకృష్ణ తదితరులున్నారు.



# కరీంనగర్ ఎంపీ టికెట్ బ్రాహ్మణులకు కేటాయించాలి

**- మృత్యుంజయం అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పరిశీలించాలి**

**- అఖిల బ్రాహ్మణ సంఘం డిమాండ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాబోయే లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలోని 17 పార్లమెంటు స్థానాల్లో బ్రాహ్మణులకు ఒక స్థానాన్ని కేటాయించాలని అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించని కరీంనగర్ పార్లమెంటు స్థానాన్ని బ్రాహ్మణులకే కేటాయించాలని కాంగ్రెస్ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేసింది. గురువారం కరీంనగర్ సంఘ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశం ఈ మేరకు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. బ్రాహ్మణ కుటుంబాలు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి వెన్నదన్నుగా ఉంటూ, ప్రతి ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతు నిస్తూ వస్తున్న విషయాన్ని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కస్బా భూమేశ్వరరావు, పురం ప్రేమ్ చందర్‌రావు గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు బ్రాహ్మణుల పట్ల చిన్నచూపు చూస్తూ వారికి రాజకీయ అవకాశాలు లేకుండా చేస్తున్నాయని వారు ఆరోపించారు. కరీంనగర్ పార్లమెంటు స్థానన్ని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్సు ను కోరుకునే మాజీ శాసనసభ్యుడు కటకం మృత్యుంజయంకు టికెట్ కేటాయించాలని, ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అఖిల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కస్బా భూమేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు నేదునూరి వామన్ రావు, ప్రధాన కార్యదర్శి పురం ప్రేమ్ చందర్‌రావు, ఉపాధ్యక్షులు జీవి రంగారావు, బండపల్లి ఉపేందర్ శర్మ, యోగ మాస్టర్ సంపత్ కుమార్, డాక్టర్ దీపక్ బాబు, మూగ హరిశంకర్ శర్మ, నాయకులు బొమ్మన రాధాకిషన్‌రావు, బొప్పరాజు అశోక్‌రావు, మూగ నాగన్న, రాజు, జీవి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో పోలీస్ బలగాలు గాలింపు





**- బాసాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో..**

**భయందోళన పరిస్థితులు**

**- లొంగిపోయిన 10మంది మిలిషియన్ సభ్యులు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా బాసాగూడ అటవి ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు నక్సల్స్ మృతి చెందిన సంఘటన విధితమే.. అనంతరం కొబ్రా, సిఆర్‌పిఎఫ్, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు కాల్పులు జరిగిన ప్రాంతంలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడంతో ప్లాటూన్‌లో పనిచేస్తున్న నక్సల్స్ కు తోడుగా ఉన్న మావోయిస్టు మిలిషియన్ సభ్యులు ఇద్దరు మహిళలతో పాటు ఎనిమిది మంది పోలీసులకు లొంగిపోగా, కాల్పుల్లో తప్పించుకుపోయిన మరో ప్లాటూన్ సభ్యుడు పోలీసులకు లొంగిపోయినట్లు సోషల్ మీడియాలలో గురువారం ఉదయం నుండి ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి. దండకారణ్యంలో దట్టమైన అటవి ప్రాంతంలో ఇంక గాలింపు చర్యలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. సంఘటన స్థలంలో మావోయిస్టుల డంపులో మందుగుండు సామాగ్రి, వాకిటాకిలు, కార్‌డెక్స్ వైర్లు, ఆధునాతన ఆయుధాలు స్పెషల్ పార్టీ బలగాలకు లభించిన్నట్లు సమాచారం. చత్తీస్‌ఘడ్ బీజాపూర్ జిల్లాలో గత నెల రోజులుగా జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కంటిమీద కునుకు లేకుండా పోయినట్లు లొంగిపోయిన మిలిషియన్ సభ్యులు పోలీసులకు వెల్లడించినట్లు తెలుస్తుంది..? పోలీసుల గాలింపు చర్యల్లో రహస్య దట్టమైన పొదల్లో నక్కిఉన్న మిలిషియన్ సభ్యులు ప్రాణాలు కాపాడుకునేందుకు వారే పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. బీజాపూర్ ప్రాంతంలో పార్లమెంట్ ఎన్నికలు రెండోవ దశలో జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో చోటు చేసుకుంటున్న వరుస సంఘటనలతో చత్తీస్‌ఘడ్ బీజాపూర్, బాసాగూడ, తెలంగాణ ప్రాంతానికి ఆనుకుని ఉన్న చెర్ల, దుమ్మగూడెం, పరిసర ప్రాంతాలలో భయానక పరిస్థితులు నెలకొన్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు బాసాగూడ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టు పార్టీ పశ్చిమ బస్తాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ అక్కడి మీడియాకు ఈ నెల 30న బీజాపూర్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చిన్నట్లు పేర్కొన్నారు. దీనితో పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు ఎక్కడైన మావోయిస్టులు ప్రతికారంతో దాడులు చేస్తారని ఆనుమానిస్తున్నారు. ముందస్తుగా గాలింపు చర్యలు ముమ్మరం చేసారు. దండకారణ్యంలో మావోయిస్టుల కదలికలను పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు ఎప్పటికప్పుడు నిశితంగా డేఘా కండ్లతో పరిశీలిస్తున్నారు. ఆ ప్రాంతంలో పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఎప్పటికప్పుడు భద్రత చర్యలకు ఆధేశాలు ఇస్తున్నట్లు తెలుస్తుంది. పట్టుబడిన మిలిషియన్ సభ్యుల నుండి స్పెషల్ పార్టీ పోలస్ బలగాలు అందినంత మేరకు మావోయిస్టుల సమాచారాన్ని రాబడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఎన్నికల ముందు చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయోనన్న భయంతో ఆ ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

# పోషణ్ పక్వాడాలో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు

**కరీంనగర్, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 23 వరకు నిర్వహించిన పోషణ్ పక్షోత్సవాల నిర్వహణలో కరీంనగర్ జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోషణ్ అభియాన్ కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించిన జిల్లా కోఆర్డినేటర్ ఈ.నాగరాజు, ప్రాజెక్టు అసిస్టెంట్ జి.రోమీల, హుజురాబాద్ సిడిపిఓ తిరుపతమ్మ, సూపర్‌వైజర్ శిరీష, బ్లాక్ కోఆర్డినేటర్ కె.నాగరాజు, అంగన్వాడీ టీచర్ కరుణ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి మాట్లాడుతూ.. పోషణ్ పక్వాడ 2024 కార్యక్రమాల నిర్వహణలో కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన సిడిపిఓలు, సూపర్వైజర్లు, డిపిఏలు, అంగన్వాడీ టీచర్లను అభినందించారు.






## తెలంగాణ రాష్ట్రాన్ని
# కెసిఆర్ కుటుంబం దోచుకుంది

**- ఫోన్ ట్యాపింగ్ కేసులో పీకల్లోతు కష్టాల్లో కుటుంబ సభ్యులు**

**- అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్న బావ బామ్మర్దులు**

**- కల్వకుంట్ల కుటుంబంపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం రాబంధుల్లా దోచుకున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలో విలేకరులతో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కెటిఆర్ మాట్లాడిన మాటలు చూస్తుంటే వారికి మతి భ్రమించి, అధికారం కొల్పోయిన భ్రమలో తన నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ఒకవైపు తన సోదరి కవిత లిక్కర్ స్కామ్‌లో తీహార్ జైల్లో ఉందని, ఫోర్జరీ, చీటింగ్ కేసులో సంతోష్ రావు, బావబామ్మర్దులు హరీష్ రావు, కెటిఆర్, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌లు ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకు ఒక కథనం వినిపిస్తున్న వేళ మతి కొల్పోయి మాట్లాడుతున్న మాటలు తప్ప ఇంకోటి కాదని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం చలికాలంలో ఏర్పడిందని, వేసవి కాలం అయిపోయి వర్షాకాలంలో వర్షాలు పడకుంటే కరువు వచ్చిందంటే ఒక అర్థం ఉంటుందని, కానీ ఇప్పుడు వర్షాలు పడటం లేదని, వాళ్ల చేస్తున్న వాధనలో నిజం లేదని అన్నారు. వాళ్ల మాటలు చూస్తుంటే బావ బామ్మర్దులు కలిసి రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని కంకణం కట్టుకున్నారని అనిపిస్తుందని అన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో కేవలం మీ కుటుంబ సభ్యులు బాగు పడ్డారు తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మీరు చేసిందేమీ లేదని అన్నారు. మీ కుటుంబ సభ్యుల అవినీతి అక్రమాల కేసుల్లో పీకల్లోతుకి మునిగిపోయారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కుటుంబం బంధీ అయిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిచుట్టూ సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలో ఎవరే మాట్లాడుతున్నారో విన్న మీరు ఈ రోజు నైతికత గురించి మాట్లాడటం చూస్తే విడ్డూరంగా ఉందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తూ భార్య భర్తలు మాట్లాడుకునే మాటలు వింటూ వ్యాపారస్తుల మాటలు వింటూ రాజకీయ నాయకుల మాటలు వింటూ సినీ ప్రముఖుల మాటలను కూడా విన్నారని, అవి తెలంగాణ ప్రజలకు తెలిసి ఆ కేసులో ఎక్కడ అరెస్ట్ అవుతామనే భయంతో నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. అసలు రాష్ట్రంలో కృత్రిమ కరువు బిఆర్‌ఎస్ వారే సృష్టిస్తున్నారని, లక్షల కోట్ల ప్రజాధనంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేసి అది కృంగిపోగానే పది టిఎంసిల నీటిని సముద్రంలోకి విడిచి పెట్టింది మీరుకాదా అని ప్రశ్నించారు. రెండు సార్లు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తే ప్రతిపక్ష నాయకుని హోదాలో కెసిఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బిఆర్‌ఎస్ వారి మాటలు నమ్మే రోజులు పోయాయని, రాష్ట్రంలో కరువు రావాలని బిఆర్‌ఎస్ వారు కోరుకుంటున్నారని అన్నారు. గత పాలకులకు ముందు చూపు లేకపోవడం వల్ల కృష్ణా జలాలను పక్క రాష్ట్రం వారికి అప్పజెప్పారని అన్నారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ప్రజలపై 6లక్షల 67వేల కోట్ల భారం మోపారని అన్నారు. ఆరు గ్యారెంటీలపై వారు చేస్తున్న ఆరోపణలు చూస్తే నవ్వొస్తుందని అన్నారు. రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత ప్రయాణంతోపాటు ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలు పెంచామని అన్నారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, 500లకే సిలిండర్‌తోపాటు ప్రతి నియోజక వర్గానికి 3600 ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. తంగళ్ళపల్లిలో కెటిఆర్ మాట్లాడిన మాటలు ఖండిస్తున్నామని అన్నారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, సంగ స్వామి, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, కూర దేవయ్య, పుల్కం రాజు తదితరులున్నారు.

# జయతు.. జయతు.. సినిమా ముహుర్తానికి క్లాప్ కొట్టిన ఓడితల ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ సమీపంలోని సింగాపూర్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం ఉదయం సీనియర్ కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్‌బాబు జయతు.. జయతు.. సినిమా ముహుర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి సినిమా ప్రారంభించారు. అంతకుముందు ఆలయంలోని స్వామి వారి సన్నిధిలో డైరెక్టర్ శ్రావణ్‌కుమార్, ప్రొడ్యూసర్ జమదగ్ని, హీరో రాఖీ, హీరోయిన్ శ్రీరమ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజురాబాద్ డివిజన్ నుండి మాచనపల్లి, వీణవంక, వల్బాపూర్, రెడ్డిపల్లి, హుజురాబాద్ గ్రామాల నుండి ఇప్పటికే పలు వురు సినిమా రంగంలో అడుగుపెట్టి చిత్రాలను నిర్మించారు. ప్రస్తుత నిర్మాత జమదగ్ని గతంలో తీసిన సైన్యం సినిమా విజయవంతం కాగా, ప్రస్తుతం పవిత్రమైన గ్రామీణ ప్రేమకు అద్దం పట్టేవిధంగా నేటి యవతరానికి నచ్చే విధంగా జయతు.. జయతు సినిమా ఉంటుందని డైరక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ఈ సినిమా షూటింగ్ కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ ప్రాంతంలో జరుగుతుందని, ఏప్రిల్ 10వ తేది నుండి రెగ్యూలర్ షూటింగ్ జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా క్లాప్ కొట్టిన అనంతరం ఓడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో తెలంగాణ ప్రాంత బిడ్డలు అతి తక్కువ సంఖ్యలో ఉన్నారని, హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో చిత్రాలు నిర్మించడానికి



ముందుకు రావడం తనకు గర్వకారణంగా ఉందని ప్రణవ్‌బాబు అన్నారు. అన్ని రంగాలలో హుజురాబాద్ ప్రాంతం మహోన్నతంగా రాణించాలని ఆ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తు న్నట్లు ప్రణవ్‌బాబు పేర్కొన్నారు. సినిమా షూటి ంగ్ విషయం హుజురాబాద్ ప్రాంతంలో ఒక్క సారిగా దావనంగా వ్యాపించడంతో హీరో, హీరోయిన్‌లను చూడడానికి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు.

## స్వేచ్ఛగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలి : సిఐ రమేష్

పోతిరెడ్డిపేట, సిర్సపల్లిలో పోలీస్ కవాత్..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కొద్దిరోజుల్లో జరుగనున్న పార్లమెంట్ సాధారణ ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేష్ గురువారం మండలంలోని పోతిరెడ్డిపేట, సిర్సపల్లి గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా సిపి ఆధేశాల మేరకు స్పెషల్ పార్టీ సిఐఎస్ఎఫ్ పోలీస్ బలగాలతో, సాట్ టీం బలగాలతో రెండు గ్రామాలలో పోలీసులు కవాతు చేసి గ్రామ కూడళ్ల వద్ద సిఐ రమేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్నదని, ఎలక్షన్ కోడ్ నందు, వాట్సాప్ గ్రూప్‌లలో అభ్యంతరకరమైన మేసేజ్‌లను షేర్ చేయకూడదని, ఎలాంటి మీటింగ్‌లకైన షరతులతో కూడిన పర్మిషన్లు తీసుకోవాలని సిఐ రమేష్ ప్రజలకు వెల్లడించారు. ఓటు హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును సద్వినియోగం చేసుకోవాలని సిఐ రమేష్ సూచించారు. అన్ని ప్రాంతాలలో శాంతియుత వాతవారణంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని సిఐ రమేష్ పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, జవాన్లు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రణవ్



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ రాజారామ్ తల్లి ప్రమీల అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఎండి. సజ్జద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ప్రత్యేక అధికారి



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి నవీన్ కుమార్ అన్నారు. గురువారం జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామాలలో మంచి నీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలో కూడా మంచినీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని పంచాయతీ ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడివో కె. భీమేష్, ఇంచార్జి తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపివో సతీష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివ ప్రసాద్, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాల ఆంజనేయస్వామి 18వ వార్షికోత్సవ వేడుకలు.



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని హనుమాండ్లపల్లి మోత్కులగూడెం లోని బాల ఆంజనేయ స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బాల ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బాల ఆంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలలో కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పిఏసిఎస్ జమ్మికుంట చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, కౌన్సిలర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## శివుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.. మాజీ ఎంపి



వీణవంక, ప్రభాత వార్త:

రాబోయే కాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు శివుని ఆశీస్సులతో సమృద్ధిగా పండి గ్రామస్థులంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎంపి వినోద్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. దీనికి మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు హజరు కాగా ఆలయ కమిటి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే కాలంలో శివపార్వతుల ఆశీస్సులతో కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఆలయ ప్రాంగణానికి ఆలయ కమిటి కోరిన అభివృద్ధి పనులకు తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవా రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఎంపిటిసి రజిత పుల్లారెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ చంద్రమౌళి, కోశాధికారి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ సుజాత కిషన్ రెడ్డితో పాటు ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాముని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే, మాజీ ఎంపి

వీణవంక, ప్రభాత వార్త:

రాబోయే కాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండడంతో ప్రజలంతా శ్రీరాముని ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. గురువారం వీణవంక మండలం లోని శ్రీ ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపి వినోద్ కుమార్ లు హజరుకాగా ఆలయ కమిటి వారిని పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామస్థులంతా విరాళాలతో సీతారాముల కళ్యాణం నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గత సంవత్సరం ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి ప్రకటించిన విరాళాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్షా విరాళం ఆలయ కమిటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండోచైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, విండో డైరెక్టర్ కావ్య శ్రీనివాస్, మాజీ సర్పంచులు రఘుపాల్ రెడ్డి, ఆలయకమిటి చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ కామిడి పుల్లారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మర్ క్యాంప్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న సమ్మర్ క్యాంప్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వాలంటీర్లు చేస్తున్న బాధ్యత చాలా గొప్పదని, సమ్మర్‌క్యాంప్‌ల ద్వారా విద్యార్థులకు మంచి అంశాలను నేర్పాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సమ్మర్‌క్యాంప్‌లో వారి పేర్లు రిజిస్టర్ చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు సమన్వయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 75 మంది వాలంటీర్లకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ పట్ల శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని 100 గ్రామాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థుల కోసం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ఆధ్వర్యంలో భారత్ దేఖో టీమ్ ద్వారా ప్రత్యేక సమ్మర్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి రోజూ ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి డాక్టర్ పిఎం షేక్, భారత్ దేఖో టీమ్ సభ్యులు, ఎంఈఓలు, టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### మహిళా సాధికారత స్పెషలిస్ట్ స్వప్న



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు. గురువారం మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ పిల్లల సంరక్షణ చట్టాలు, ఫోక్సో చట్టం, హెల్ప్ లైన్ నెంబర్లు, సఖి కేంద్రం సేవలు, పోష్ చట్టం, పిసి-పిఎన్‌డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించాలి, గుడ్, బ్యాడ్ టచ్‌ల గురించి విద్యార్థులకు వివరించారు. పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం గురించి అవగాహన కల్పించామని అన్నారు. అనంతరం వైద్య శాఖ అధికారులు ఆడ పిల్లలకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఋతు క్రమం, పోషక విలువలను వివరిస్తూ, పిల్లల ఎదుగుదలలో వచ్చే శారీరక మార్పుల గురించి అవగాహన పెంచుకొని ఆందోళనలను తగ్గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల విజయ రావు, వైద్యాధికారులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వప్న, డిపిహెచ్ఎన్ఓ, దోరుకమ్మ, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## సింగరేణి నోటిఫికేషన్‌లలో దివ్యాంగులకు 4శాతం రిజర్వేషన్ కల్పించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణిలో ఎక్స్‌టర్నల్, ఇంటర్నల్ నోటిఫికేషన్లలో యాజమాన్యం దివ్యాంగులను విస్మరించిందని, సింగరేణి నోటిఫికేషన్లు పూర్తిగా లోపభూయిష్టంగా ఉన్నాయని ఏఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు 2016లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని జీవో విడుదలైనప్పటికీ ఈ విషయాన్ని దృష్టిలోకి తీసుకోకుండా నోటిఫికేషన్ వేయటం వల్ల దివ్యాంగులకు నష్టం వాటిల్లుతుందని, సింగరేణి నోటిపికేషన్లలో రాజ్యాంగ బద్ధంగా ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బ్రాంచి ఇన్‌ఛార్జి రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, ఉపాధ్యక్షులు అన్నారావు, నాయకులు శ్యాంసన్, సాంబ శివ రావు, రవి కుమార్, సంపత్, మహేందర్ తదితరులున్నారు.




## పెద్దపల్లి పార్లమెంట్ టిక్కెట్టును మార్చి మాదిగలకే ఇవ్వాలి

### ఏఐసిసి ఆఫీస్ ముందు మాదిగ శక్తి ఆధ్వర్యంలో ధర్నా




పెద్దపల్లి,ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను మార్చి టిక్కెట్ మాదిగలకు కేటాయించి, తెలంగాణలోని 80లక్షల యావత్ మాదిగల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని మాదిగ శక్తి ఆధ్వర్యంలో ఏఐసిసి ఆఫీస్ ముందు రెండు వందల మందితో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం కల్నల్ రోహిత్ చౌదరికి వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి రాజకీయంగా జరుగు తున్న అన్యాయంపై పూర్తిగా వివరించడం జరిగింది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఒకే కుటుంబానికి చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడం జరిగిందని, దానికి ఆ పరిధిలోని మాదిగ సామాజిక వర్గం మొత్తం వారి వెన్నంటి ఉండి వారిని గెలిపించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు అదే కుటుంబానికి సంబంధించిన వ్యక్తికే మళ్లీ పెద్దపల్లి పార్లమెంట్ టిక్కెట్ ఇవ్వడమంటే తెలంగాణ రాష్ట్రంలోని 80లక్షల మంది మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యావత్ మాదిగలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడిన విషయాన్ని మరిచి రాష్ట్రంలో మూడు ఎస్సీ పార్లమెంట్ స్థానాలు ఉండగా, అందులో నుంచి మాదిగలకు న్యాయంగా రెండు పార్లమెంట్ స్థానాలను కేటాయించాల్సి ఉండగా, అందులో నాగర్ కర్నూలు, రెండవది పెద్దపల్లి స్థానాలకు మాల సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందని, ఈ విధానంతో మాదిగ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, వెంటనే పెద్దపల్లి నుంచి వంశీకృష్ణ పేరును మార్చి మాదిగలకే కేటాయించాలని, అలాగే వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని, కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాలను మాదిగలకే కేటాయించాలని, అది కూడా తెలంగాణ ఉద్యమ నాయకులు గజ్జెల కాంతం, పిడమర్తి రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉట్ల ప్రసాద్‌లకు ఇవ్వాలని ఈ వినతి ద్వారా కోరారు. కార్యక్రమంలో మాదిగ శక్తి, మాదిగ జెఏసి, మాదిగ రాజకీయ వేదిక, మాదిగ దండోరా సంఘాల నాయకులు కల్లెపల్లి రవి, సతీష్, కిషోర్, పర్వతాలు, చంద్రు, సందీప్, నర్సయ్య, పవన్ కళ్యాణ్, మొగిలి, భూమయ్య, రాజేందర్, సుందర్, కాంతయ్య, రాజేశ్వరి, సుజాత, సిరిసిల్ల నర్సయ్య, శారదలతోపాటు సుమారు రెండు వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అంతర్గాం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## 10వ తరగతి జీవశాస్త్రం పరీక్షకు 7,716 మంది హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

10వ తరగతి జీవ శాస్త్రం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గురువారం నిర్వహించిన పదవ తరగతి జీవ శాస్త్రం పరీక్షలో 7,728 మంది విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8 శాత హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 1 పరీక్షా కేంద్రాన్ని, డిఈఓ 2 పరీక్షా కేంద్రాలను సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, జీవ శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డిఈవో మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఏప్రిల్ 6 వరకు బేటీ బచావో బేటీ పడావో ఐఈసి మెటీరియల్ కొరకు టెండర్ సమర్పణ గడువు

– అదనపు కలెక్టర్ జీవి.శ్యాంప్రసాద్ లాల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఏప్రిల్ 6 వరకు బేటీ బచావో బేటీ పడావో ఐఈసి మెటీరియల్ కొరకు టెండర్ సమర్పణ గడువు ఉందని అదనపు కలెక్టర్ జీవి.శ్యాంప్రసాద్ లాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల 6 సాయంత్రం 5గంటల లోపు సీల్డ్ టెండర్ సమర్పించడానికి గడువు ఉందని, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సీల్డ్ టెండర్లు సమర్పించాలని, మిగిలిన వివరాలకు కార్యాలయపు పని వేళల్లో 7382452944 నెంబర్‌కు సమర్పించాలని, ఈ టెండర్ రద్దు మార్పులు చేయు పూర్తి అధికారం కమిటీ చైర్మన్‌కు ఉంటుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మైనారిటీ బాలికల పాఠశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ప్రదర్శన



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రంగంపల్లి మైనారిటీ బాలికల పాఠశాలలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారిచే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాలికలు మహిళా చట్టాలు, మహిళా సంరక్షణ, హెల్ప్‌లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, గుడ్ అండ్ బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో మంథని, రంగంపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీలు పాల్గొని, వారు తయారుచేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, ఎండబ్ల్యూడి సూపరింటెంట్ ఫర్హాన్, సీనియర్ అసిస్టెంట్ అఫ్సన్, ఆర్ట్ టీచర్స్ వాణి, కల్పన, స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చి 30వ వరకు గడువు పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థలలో 6 నుంచి 9వ తరగతులలోఖాళీగా ఉన్న సీట్ల కోసం, అదేవిధంగా కరీంనగర్, గౌలి దొడ్డి సిఓఇలో 9వ తరగతిలో రెగ్యులర్ ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21న జరుగనుందని, దీనికి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ మార్చి 30 వరకు పొడగించడం జరిగిందని, కరీంనగర్ సిఓఇలో 80 సీట్లు బాలురకు, 80 సీట్లు బాలికలకు, గౌలిదొడ్డి సిఓఇలో 80 సీట్లు బాలికలకు 9వ తరగతిలో ఉన్నాయని పెద్దపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ సమన్వయాధికారి జెజె.తెరిసా తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.మరిన్ని వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్.ఎసి.ఇన్‌లో సంప్రదించాలని తెలిపారు.

# చెంగిచర్లలో దాడికి గురైన హిందూ కుటుంబాలకు న్యాయం జరగాలి

**- బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు**

**చెన్నాడి రాజిరెడ్డి**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

చెంగిచర్లలో దాడికి గురైన హిందూ కుటుంబాలకు న్యాయం జరగాలని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నాడి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో రాజన్న సిరిసిల్ల యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చెన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో స్థానికంగా ఉండే గిరిజనులు హోళీ పండుగను జరుపుకుంటుండగా మసీదుల నుండి వచ్చిన కొంత మంది ముస్లీం మతోన్మాద గుండాలు గుంపుగా చేరి హోళీ సంబరాలు జరుపుకుంటున్న హిందూ మహిళలపై స్థానికంగా నివసిస్తున్న సుమారు 25 పేద హిందూ కుటుంబాలపై విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడున్న పోలీస్ యంత్రాంగం దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలను తీసుకోకపోవడమే కాకుండా తిరిగి దాడికి గురైనా బాధితులపై కేసులను నమోదు చేయడాన్ని ఖండిస్తూ అలాంటి మతోన్మాద శక్తులకు కొమ్ముకాస్తు గంపగుత్త ఓట్ల కోసం బాధితులకు అండగా నిలబడాల్సిపోయి మైనార్టీ సంతూష్టీకరణ కోసం ఎన్నికల్లో లబ్దిపొందాలనే ఒక దుర్మార్గపు ఆలోచనలకు తెరతీస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ ఘటన జరిగి 48 గంటలు కావస్తున్న దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని బిజెపి యువమోర్చా పక్షాన ఖండిస్తున్నామని తెలిపారు. గాయపడిన స్త్రీలను ఆసుపత్రిలో చేర్చుకోలేక ప్రథమ చికిత్స మాత్రమే అందించి పంపించడం, చివరికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రెడ్డి చొరవతో బాధిత మహిళలను గాంధీ ఆసుపత్రికి తరలించారంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబడుతుందని, సిఎం రేవంత్ రెడ్డి



దీనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. స్థానికంగా ఉండే 40 డబుల్ బెడ్ రూం ఇండ్లకు ఎలాంటి నీడలేని గుడిసెల్లో నివసించే 25 కుటుంబాల్లోని పేదలకు కేటాయించకుండా కేవలం 6 కుటుంబాలుగా ఉన్న ముస్లీం కుటుంబాలకు కేటాయించడం ఎక్కడ న్యాయమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు కోమటిరెడ్డి రాం మోహన్ రెడ్డి, బుర్ర మహేష్ గౌడ్, అన్నాడి కమలాకర్ రెడ్డి, స్థానిక బూత్ అధ్యక్షులు మళ్ళబోయిన రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## చిత్రలేఖనంలో రాణిస్తున్న సర్కార్ విద్యార్థులు

- జిల్లా రాష్ట్ర స్థాయిలో బహుమతులు
- ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు



చొప్పదండి ప్రభాతవార్త: ఒక చిత్రాన్ని కుంచే నుండి జాలువార్చాలంటే ఎంతో నైపుణ్యం, ఓపిక, ప్రతిభ సమయనం తప్పనిసరిగా అవసరం. ఒక చిత్రాన్ని చిత్రించి అకర్షించేలా రూపుదిద్దుకోవాలంటే దానికి ఎంతో శ్రమపడాల్సి వస్తుంది. గీసిన చిత్రాలను చూసి పలువురు బేష్ అని అన్నప్పుడు అది గీసిన చిత్రకారులకు మనుసులో ఎంతో ఉత్సహం, ఉత్తేజం తునికిసలాడుతుంది. అదేకోవాలో చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గీసిన చిత్రలెన్నో జిల్లా రాష్ట్రస్థాయిలో బహుమతులను అందుకుని పాఠశాల కీర్తికేరాటాన్ని ఎగురవేస్తున్నారు. పాఠశాలలో తాత్కలిక పద్దతిన విదులను నిర్వర్తిస్తున్న ఆర్ట్ ఉపాధ్యాయులు చేపూరి గోపి విద్యార్థులకు అందించిన సూచనలు, శిక్షణల్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు అద్భుతమైన కళ చిత్రాలను తమ చేతి ద్వారా జాలువార్చి ఎంతోమందిని అబ్బురపరిచారు. ప్రకృతి అందాలను చిత్రించడంలో బావాలను వ్యక్త పరచడంలో సమాజంలోని రుగ్మాతలను కళ్లకు కట్టినట్లుగా చూపించడం పక్షుల ప్రకృతి అందాలను సముద్రపు తీరాలను, ఓయాసిస్సులను పర్యావరణం పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులు చిత్రికరించిన చిత్రాలు జిల్లా రాష్ట్రస్థాయిలో బహుమతులను అందుకున్నాయి. ఆర్టు ఉపాధ్యాయులు చేపూరిగోపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ప్రోత్సహంతో విద్యార్థులను చిత్రలేఖనంలో రాణించేట్లు చేస్తున్నారు. చదువుతోపాటు విద్యార్థులు చిత్రలేఖనం నేర్చుకోవడం వలన వారి చేతిరాత కూడా కుదిరించి వచ్చే అవకాశం లేకపోలేదు. ఈసందర్బంగా వారిని పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే ఈ విద్యార్థులు కార్పోరేటుకు దీటుగా రాణించడం హర్షనియమని పలువురు కోనియాడుతున్నారు.

# అందరి సహకారంతో సహకార సంఘాలు దిన దిన అభివృద్ధి

**నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు**

**గంభీరావుపేట సింగిల్ విండో మహాజన సభ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:




అందరి సహకారం, తోడ్పాటుతో సహకార సంఘాలు దిన దిన అభివృద్ధి చెందుతున్నట్లు నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో నిర్వహించిన మహాజన సభకు చైర్మన్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార రుణాలపై 2.25లక్షల లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. 2017-18లో 6.30లక్షల వ్యవసాయ రుణాలు అందచేస్తే, 2022-23లో 11.97లక్షల వ్యవసాయ రుణాలు అందచేసినట్లు వివరించారు. గత ఐదేళ్లలో ఆరు రేట్లు వ్యవసాయ రుణాలు పెరిగినట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన రుణాలు 96శాతం వరకు వసూళ్లు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఒక్కటి రెండు మొండి బకాయిలు ఉన్నచో వారికి సిబ్బంది అవగాహన కల్పించి వసూళ్ల జరుపుతున్నట్లు తెలిపారు. సహకార వ్యవస్థలో 7 శాతం వడ్డితో రుణాలు అందచేస్తున్నట్లు అదే కమర్షియల్ బ్యాంకలలో 8.5వడ్డితో రుణాలు అందచేస్తున్నాయని అన్నారు. నిబంధనల మేరకు పెట్రోలు బంక్ నిర్మాణం జరుగుతున్నట్లు త్వరలోనే పనులు పూర్తయి వినియోగదారులకు పెట్రోలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గోరంటాలలో సహకార సంఘం ద్వారా నిర్మించిన గోదాం నిర్మాణం పూర్తయిందని రైస్‌మిల్ పనులు కూడా పూర్తవుతుండి త్వరలోనే రైతులకు అందు బాటులోకి రానుందన్నారు. సహకార సంఘంలో సభ్యుల వాటధనం, రావల్సిన బకాయిలు, రాబడి, బ్యాంక్ నందు వాటాలు తదితర అంశాలను క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ముద్దం శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రామాంజనేయగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, డైరెక్టర్లు లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, మల్యాల రాజువీర్, రాగుల అంజిరెడ్డి, ఎల్లవ్వ, ఆరుట్ల రాజిరెడ్డి, మద్దుల రమణ, కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, మేనేజర్ సత్యంరావు, సిబ్బంది నాగరాజు, పురం విష్ణు, మహేందర్, దేవేందర్, నరేందర్ అనిల్, నవీన్‌లతో పాటురైతులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ అభివృద్ధికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన సిమెంటు ఇటుకల వ్యాపారి బొడిగే వనిత మోహన్ దంపతులు విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు సాయిబాబా ప్రధాన ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్బంగా వారు 51116/- రూపాయల నగదును ఆలయ ట్రస్టు చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా భక్తులు అలయ ట్రస్టు సభ్యులుగా చేరాలనుకుంటే ఆలయ ట్రస్టు కమిటిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలయ ట్రస్టు ప్రధాన కార్యదర్శి డోలి రాజయ్య, కోశాధికారి దండె లింగన్న, ప్రధాన కార్యదర్శి దూస రాము, ఉపాధ్యాక్షులు కటుకం మహేష్, కార్యవర్గ సభ్యులు తాటిపెల్లి అంజయ్య, ట్రస్టు సభ్యులు వల్లాల నాగేష్, గుర్రం ఆనందరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.



## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఏసిపి



కమలాపూర్, ప్రభాత వార్త:

త్వరలో జరగబోయే పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా గురువారం కాజీపేట ఏసిపి పుప్పాల తిరుమల్ కమలాపూర్ ను పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల గురించి పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా కమలాపూర్, ఉప్పల్, కన్నూరు గ్రామాలలో గల పోలింగ్ స్టేషన్లను సందర్శించి అట్టి పోలింగ్ స్టేషన్లలో కాంపౌండ్ వాల్, గేట్, వాటర్ ఫెసిలిటీ, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటి సరిగా ఉండేలా చూసుకోవాలని తగు సూచనలు చేశారు. అదే విధంగా కన్నూరు గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ న్ సందర్శించి ఏసిపి తిరుమల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుమల్, సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నానో యూరియాతో అధిక ప్రయోజనాలు

**ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ నరేష్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నానో యూరియాతో అధిక ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి రైతు ఇఫ్కో నానో యూరియాను వినియోగించుకుని అధిక లాభాలు పొందాలని ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ నరేష్ అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో నానో యూరియా, నానో డిఎపిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా తక్కువ పరిమాణంలో వాడకం ద్వారా నాణ్యతో పాటు ఉత్పత్తి పెరిగి ఆదాయాన్ని పెంచుతుందని వివరించారు. సాధారణ యూరియాతో పోల్చితే మొక్కలు నత్రజనిని పీల్చుకొనేటువంటి సామార్థ్యం నానో యూరియాలో 85శాతం అధికంగా ఉంటుందని అవగాహన కల్పించారు. కాలానుగుణగా వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని అందుకు అనుగుణంగా రైతులు ముందుకు సాగాలని సూచించారు. రసాయనాలు పిచ్‌కారి చేసేందుకు డ్రోన్‌లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక గంట వ్యవదిలో ఒక ఎకరా పంట పొలానికి డ్రోన్ ద్వారా పిచ్‌కారి చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో పాటు సింగిల్ విండో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ 2వ కేంద్రంలో ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్‌శాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన, జన్మదిన వేడుకలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తుందని అన్నారు. అంగన్‌శాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు బండి శోభ, అనిత, పిల్లల తల్లులు ఉన్నారు.

## అమరజీవి బండారి చిరంజీవి ఆశయ సాధనకై ఉద్యమించాలి

-ఎంసిపిఐ(యు) పార్టీ కార్యదర్శి వర్గసభ్యులు పెద్దారపు రమేష్



ప్రభాతవార్త-బాలసముద్రం:
దామెర మండలం హనుమకొండ జిల్లా తక్కళ్ళపాడు గ్రామంలో గురువారం ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు అమరజీవి బండారి చిరంజీవి స్థూప నిర్మాణంకై శంకుస్థాపన హనమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దారపు రమేష్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులై 20 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు పార్టీలో చేరి అనేక విద్యార్థి సంఘ బాధ్యతలు చేపట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలను నిర్వహించారన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా విద్యార్థి జేఏసీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించి వరంగల్ జిల్లా కో-కన్వీనర్‌గా పని చేశారన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కేంద్రంగా చేసుకుని మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని పతక స్థాయికి తీసుకెళ్లడంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో అరెస్టులు లాటి దెబ్బలు లెక్కచేయకుండా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించారన్నారు. అమరజీవి బండారి చిరంజీవి ఈ దేశంలో దోపిడీ లేని ఆసమనతలు లేని సమాజం రావాలని నవ సమాజం ఏర్పడాలని కార్మిక కర్షక కూలి రాజ్యం ఏర్పడాలని మనువాద అగ్రవర్ణ ఆదిపత్య వ్యవస్థ స్థానంలో ఎలాంటి కులవ్యత్యాసాలు, వర్గ వ్యత్యాసాలు లేని వర్గ రహిత కులరహిత సమ సమాజ నిర్మాణం కావాలని పరితపించి పోరాటాలు చేశాడన్నారు. నీతి నిజాయితీకి నిలువెత్తు రూపంలో నిలుస్తూ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పోరాడుతున్న బండారి చిరంజీవి మే 28, 2023న రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి సంస్మరణర్థం వారి త్యాగాల ముందు భవిష్యత్తు తరాలకు తెలియజేయడం కోసం ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తక్కెళ్లపాడు గ్రామంలో స్థూప నిర్మాణం చేయుటకు పూనుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గురువారం స్తూప నిర్మాణకై శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కుసుంబ బాపురావు, కర్ర రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మంద భద్రయ్య, సీనియర్ కామ్రేడ్ కర్ర వెంటకరెడ్డి, పార్టీ సభ్యులు మనోదర, మట్టేడ మొగిలి, గోనెల గోపాల్, తక్కెళ్లపాడు గ్రామ పెద్దలు సార కిషన్, బొడ్డు రాజయ్య, మాడిశెట్టి ం˘వి, రమేష్, రవీందర్, కుమార్, రామకృష్ణ, ప్రభాకర్, ప్రేమ్‌కుమార్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు గుడ్‌ఫ్రైడే

కొణిజర్ల, మార్చి28, ప్రభాతవార్త: క్రీస్తు చూపిన మార్గమున అనుసరణ ద్వారానే ప్రపంచ మానవాళికి రక్షణ కలుగుతుందని నేడు గుడ్‌ఫ్రైడే సందర్భంగా డాక్టర్ గొల్లమందల నోవా అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యేసుక్రీస్తును చనిపోయిన రోజుని పురస్కరించుకొని గుడ్‌ఫ్రైడే పేరుతో ప్రతి సంవత్సరం కూడా నేడు విశేషంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం తెలిసిన విషయమే. వైరా చర్చి ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ గొల్ల మందల నోవా మాట్లాడుతూ మానవాళిని రక్షించుట కొరకు యేసుక్రీస్తు భూమి మీదకు వచ్చి ప్రజల మధ్య అత్యంత పవిత్రంగా జీవించి మనుషులందరూరక్షణ పొందవలెననిపేర్కొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్



చందుర్తి, ప్రభాతవార్త:
చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని హనుమాన్ విగ్రహ పునఃప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం పాల్గొన్నారు. ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమానికి తనవంతు ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం ఉదయం ఆలయంలో నిత్య హోమం, మహాపూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, ప్రాణ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతోపాటు ప్రథమ దర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ బలిహరణం, గ్రామ బలిహరణం కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు మల్లారం రాజయ్య, చంటి ప్రసాద్, మాదం బాబు, గణేష్, సతీష్, గొర్రె నందుతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## మల్యాలలో పడకేసిన పారిశుద్ధ్యం

పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పలు వార్డులల్లో పారిశుద్ధ్యం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. గత కొద్ది రోజుల నుంచి ఈ కాలనీలలో పారిశుద్ధ్య పనులు నిర్వహించకపోవడంతో దోమల బెడద తీవ్రమైందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం ముగిసిన తర్వాత ఎవరూ పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పలు మార్లు పంచాయతీ కార్యదర్శికి, పారిశుద్ధ్య కార్మికులకు తమ కాలనీ ఆవేదనను తెలిపిన పట్టించుకోవడం లేదని అన్నారు. పారిశుద్ధ్యం పేరుకుపోవడంతో దోమల దెడద తీవ్రమై చిన్న పిల్లలు జ్వరాల భారీన పడుతున్నారని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పదవ వార్డులో పారిశుద్ధ్యం పనులు అధ్వాన్నంగా ఉన్నాయని తెలిపారు. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరారు.

## బిజేపి పార్టీ విజయం కోసం కృషి చేయాలి

పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం

వరంగల్ జిల్లా బిజేపి అద్యక్షుడు గంట రవికుమార్

వరంగల్ కలెక్టరేట్, మార్చి28, ప్రభాతవార్త:-
బిజేపి పార్టీ విజయం కోసం కృషి చేయాలని గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జోన్ ఇన్‌చార్జీల, డివిజన్ అధ్యక్షుల, డివిజన్ ఇన్చార్జిల సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలకు బూత్ స్థాయి నుండి కార్యకర్తలను సమాయత్తపరిచేందుకు అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా అద్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి వరంగల్ జిల్లా బిజేపి అద్యక్షుడు గంట రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ...ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెల్లాలని అన్నారు. పోలింగ్ బూత్ కమిటీలను పటిష్టపరుస్తూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో చేరే విధంగా ప్రతి పోలింగ్ బూత్ సభ్యులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదాన కార్యదర్శులు, బిజేపి నాయకులు, ఓబిసి మోర్చా అద్యక్షుడు, యువమోర్చా అద్యక్షుడు, బిజేపి జోనల్ ఇన్చార్జిలు, డివిజన్ అద్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## ఘనంగా శివపార్వతుల కల్యాణం



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో అతి పురాతనమైన శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శివాలయంలో గురువారం శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం 10గంటల 35 నిమిషాలకు స్వామివారి కల్యాణాన్ని వేదపండితులు కొమ్మలపల్లి సంపత్ కుమార్ శర్మ, పోరండ్ల అనిల్ శర్మ, తమ్మాల శివ చరణ్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ లత దంపతులు పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కల్యాణానికి గ్రామస్తులే కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక అర్చకులు తమ్మాల అనిల్ శర్మ, ప్రవీణ్ శర్మల ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రామప్ప హుండీ ఆదాయం రూ.4,87,908లు



వెంకటాపూర్, మార్చి 29, ప్రభాతవార్త :
ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు గురువారం ఈఓ బిల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. దేవాదాయ ధర్మదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ డి. అనిల్ కుమార్ పర్యవేక్షణలో మేడారం, మహా శివరాత్రి సందర్భంగా హుండిల్లో భక్తులు కానుకలు సమర్పించుకున్నారు. ఉదయం 11 గంటలకు జరిగిన హెండీ లెక్కింపు లో రూ. 4,87,908 లు ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. సదానందం, ఏఎస్సై కిట్టయ్య, ఆలయ పూజారులు కె. హరీష్ శర్మ, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

పాలకుర్తి, మార్చి28 ప్రభాతవార్త :
పాలకుర్తి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ సోదరుడైన రాపాక వెంకటేశ్వర్లు-అరుణ కుమారుడు శ్రీకాంత్-స్పందన వివాహనం పాలకుర్తి మండలకేంద్రంలోని మాంగళ్య గార్డెన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన టెక్నికల్ వర్క్‌షాప్



**పెద్దపల్లి,ప్రభాతవార్త**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిసా స ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల టెక్నికల్ వర్క్‌షాప్ గురువారం ముగిసింది. ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్ ఇన్ పైతాన్, జాంగో అను అంశంపై రిసోర్స్ పర్సన్ రత్న ప్రియ విద్యార్థుల సందేహాలు నివృత్తి చేసి నైపుణ్యాన్ని మెరుగు పరిచారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్, డైరెక్టర్ ఎ.నవత, టాస్క్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నికల్ వర్క్‌షాప్‌లకు ఎక్కువగా హాజరు అవ్వడం వల్ల వారి యొక్క నైపుణ్యాలు మెరుగు పడి ఉద్యోగ సాధనలో మెరుగైన అవకాశాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీదేవి జాతర

### కన్నుల పండగగా అమ్మవారి ఊరేగింపు



**గుండాల, మార్చి 28 ప్రభాతవార్త :**

మండలంలోని ముత్తాపురం గ్రామ పంచాయితీ తూరుబాక గ్రామంలో శ్రీ లక్ష్మిదేవి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. జోగ వంశీయుల ఇలవేల్పు ఆదిశక్తి లోకమాత అయిన లక్ష్మీదేవి అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా తళపతులు, వడ్డెలు, పూజార్లు అమ్మవారి ఊరేగింపు కన్నుల పండగగా నిర్వహించారు. బుధవారం అమ్మవారిని ప్రతిష్టాపనచేసిన అనంతరం కుంకుమ పూజలు నిర్వహించి మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అమ్మవారి ఊరేగింపు, లక్ష్మీదేవికి గంగాస్నానం కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. దేవతల నాట్యప్రదర్శన డప్పు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ జాతర మూడు రోజులపాటు నిర్వహిస్తారు. శుక్రవారం భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడంతో జాతర ముగుస్తుంది. ఆలయ కమిటీకి వాలంటీర్లకు యూనిఫాంను మండలంలోని వేపలగడ్డ గ్రామానికి చెందిన పాయం సుధాకర్ అందజేసారు. దీంతో ఆలయ కమిటి సభ్యులు జోగ భద్రయ్య, జోగ పోతయ్య, జోగ కృష్ణలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో పూజార్లు జోగ దమ్మయ్య, పెద్దజోగయ్య, రాంబాబు, బుచ్చయ్య, చిన్న నర్సయ్య, సారయ్య, పోతయ్య, సమ్మయ్య, భద్రయ్య, పగడయ్య, కృష్ణ, గ్రామ పెద్దలు యదళ్ళపల్లి కృష్ణ, కల్తి కాంతారావు, పూనెం లక్ష్మయ్య, గొగ్గెల లక్ష్మినారాయణ, రామస్వామి, పూనెం లింగయ్య, శివ పూజార్లు జోగ లక్ష్మయ్య, ఈసం లింగయ్య, వడ్డెలు యాప సందయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు బార్ ఆసోషియోషన్ అధ్యక్షుడిగా రవి

**ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త28:**

ఇల్లందు కోర్టు బార్ ఆసోసియోషన్ ఎన్నికలు గురువారం హోరాహోరిగా సాగగ ఈ ఎన్నికల్లో భూక్య రవి తస సమీప అభ్యర్థి నర్సయ్య పై6 ఓట్లతో ఘన విజయం సాధించాడు.ఎన్నడు లేనివిధగ ఈ సారి మొత్తం ముగ్గరు పోటీలో పాల్గొనగ రవి 25 ఓట్లు నర్సయ్యకు 19,యకయ్యకు 3 వచ్చినట్లు నిర్వహకులు తెలిపారు.ఇదిఇలా ఉండగ మిగిలిన కార్యవర్థం ఏకగ్రీవం అయింది.వీరిలో ప్రధానకార్యదర్శిగా ఉమామహేశ్వర్‌రావు,సంయుక్త కార్యదర్శిగా కీర్తి కార్తిక్,కోశాధికారిగా నవీన్ కుమార్‌ల ఎన్నికైయ్యారు.అనంతరం నూతన బార్ అసోసియోషన్ అధ్యక్షడు మాట్లాడుతూ,తనకు ఓట్లు వేసిగెలిపించిన సీనియర్,జూనియర్ నాయ్యవాదులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి గంటలు,హుండి బహుకరణ



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో గురువారం రోజున దుర్గ భవాని ఉత్సవకమిటీ సభ్యులు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి 30 వేల రూపాయల విలువ గల గంటలు,హుండీ బహుకరించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తమ్మడవేన మల్లేశం,మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు,మాజీ ఉపసర్పంచ్ కొత్త మల్లేష్,కామరాజు,కుంట రాజేశ్వర్‌రెడ్డి,శాతల్ల కాంతయ్య,దిడ్డి శంకరయ్య,తమ్మడవేన ఐలయ్య, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మరుగు దొడ్ల పరిశీలన



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో,అబ్బాపూర్ గ్రామంలో గురువారం రోజున మరుగుదొడ్లు పరిశీలన చేసిన వారు జిల్లా అదనపు విజిలెన్స్ అధికారి కొమురయ్య,ఎస్‌బిఎం రాఘవులు,జూలపల్లి గ్రామంలో ఒక మరుగుదొడ్డి,అబ్బాపూర్ గ్రామంలో రెండు మరుగుదొడ్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి పంచాయతీ కార్యదర్శి అనంతుల లక్ష్మణ్,అబ్బాపూర్ పంచాయతీ కార్యదర్శి రవికుమార్,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్,ఏపీవో సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## లాలపల్లెలో పోచమ్మ బోనాలు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రెడ్డి కులస్థుల మహిళలు నెత్తిమీద బోనాలు పెట్టుకుని పోచమ్మ దేవాలయానికి వెళ్లి మొక్కుల్ని చెల్లించుకున్నారు. పోచమ్మకు నైవేద్యం కళ్ళు ఆరబోసి పిల్లలను పాడిపంటలను చల్లగా చూడాలి తల్లి అని మొక్కుకున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి రెడ్డి కులస్థులు ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని రెడ్డి సంఘం చైర్మన్ బద్దం మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, లచ్చిరెడ్డి, మల్లారెడ్డి, హనుమంతరెడ్డి, తిరుపతిరెడ్డి,సామ రాజేశ్వర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి,శ్రీనివాసరెడ్డి, మల్లికార్జునస్వామి దేవాలయం మాజీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డితో పాటు మహిళలు పాల్గొన్నారు.

## చిన్నారికి పలువురు ఆశీస్సులు

**తల్లాడ, మార్చి, ప్రబాతవార్త28:**

పట్టణంలోని మౌనిక సిల్క్స్ యజమానురాలు గుర్రం కృష్ణకుమారి మనమరాలు ఓన్వికస్వాతిశ్రీ బారసాల వేడకకు గురువారం సాయిబాబా ఆలయంలో నిర్వహించారు. పలువురు హాజరై చిన్నారిని ఆశ్వీరదించారు. ఆశ్వీరదించినవారిలో యూనియన్‌బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ గజేంద్ర,క్యాషియర్ సురేష్, ఆలయ మాజీ డైరెక్టర్ పెరిక నాగేశ్వరరావు, రాంబాబు, కోడూరి రాము, ఎండి బహుదూర్, గుర్రం మనోజ్‌కుమార్ హాజరయ్యారు.

# మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలో గురువారం జరిగిన వివాహ వేడుకలలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్ పంక్షన్ హాల్‌లో ఉప్పమల్ల మమత శ్రీనివాస్ కూతురు అనూష మధు, అడవీ శ్రీరాంపూర్‌లో సల్పాల రజిత రవీందర్ కూతురు సుస్మిత ప్రశాంత్ వివాహ వేడుకలు జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంక్ మెనేజర్లతో సమావేశం



**గోదావరిఖని, ప్రభాతవార్త**

రామగుండం నియోజక వర్గంలోని అన్ని బ్యాంక్‌ల మెనేజర్లు, రిప్రజెంటేటీవ్‌లతో ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో ఎలేక్ట్రోరల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సస్పిషియస్ బ్యాంక్ ట్రాన్సాక్షన్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహశీల్దార్ రాంమోహన్, డిప్యూటీ తహశీల్దార్లు ఎం.తిరుపతి, ఎన్.విజయ్ తదితరులున్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీరాములు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో 43 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్ష స్థానానికి ఆలూరి శ్రీనివాస రావు, పడాల శ్రీరాములు పోటీ పడగా, పడాల శ్రీరాములు 29 ఓట్లతో అధ్యక్షుడుగా విజయం సాధించారు. అలాగే ప్రధాన కార్యదర్శి పదవీకి బోయిని భూమయ్య, జోగుల రమేష్, వేపూరి తిరుపతిలు పోటీ పడగా రమేష్ 23 ఓట్లతో గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా పెగడ శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శిగా సామల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారిగా చీకటి సంతోష్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా వడ్లకొండ రవికిరణ్, లైబ్రరీ కార్యదర్శిగా ఆవుల శివకృష్ణ, మహిళా ప్రతినిధిగా పి.సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా లక్ష్మిరాజం, బాలకిషన్ ప్రసాద్, పబ్బతి లక్ష్మికాంత్ రెడ్డి, ఆకారపు సరోత్తం రెడ్డి, వొడ్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, జూనియర్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు మల్యాల కరుణాకర్, తాళ్లపల్లి లక్ష్మణ్, ఆరెల్లి రాములు, వంగల యుగంధర్ రెడ్డి, బొబ్బిలి శ్యాం, గుడ్ల వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు.

## మల్లాపూర్‌లో ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్

**మెటుపల్లి, మార్చి28,ప్రభాతవార్త:-**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుల్‌లు సురేష్ ధనుంజయ్‌లపై గురువారం సస్పెన్షన్ వేటు పడింది. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. మల్లాపూర్ మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 17తేదిన పోలీస్ స్టేషన్‌లో మద్యంసేవించారని వీరిపై ఆరోపణలు రాగా డిఎస్పీ ఉమా మహేశ్వరరావు విచారణ చేపట్టి నివేదికను జిల్లా ఎస్పీకి పంపగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం.. హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటి, గ్రామస్థులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకురాగా వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో వందలాది భక్తుల నడుమ కళ్యాణం వైభవంగా జరిగింది. దీనికి హాజరైనా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ ప్రత్యేక పూజలు చేసి సీతారాముల ఆశీర్వాదం పొందారు. గ్రామస్థుల కోరిక మేరకు గుడికి 50వేల రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రఘుపాల్ రెడ్డి, డైరెక్టర్ కావ్య శ్రీనివాస్ రెడ్డితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సెలవు దినాలలో సైతం పన్నులు వసూలు చేయాలి : మున్సిపల్ కమీషనర్ అయాజ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, నల్ల పన్నులు వసూళ్ళు ఈనెల చివరి వరకు మార్చి 31 వ తేది వరకు పూర్తిగా 100 శాతం వసూలు చేయాలని, నేడు గుడ్ ఫ్రైడే, ఆదివారం అని తేడా లేకుండా అన్ని సెలవు రోజుల్లో సైతం పన్నులు తీసుకుంటారని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ అయాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మున్సిపాలిటీలతో పోలిస్తే జమ్మికుంట మున్సిపాలిటీ ముందుండాలని, అలా ముందుండాలంటే దానికి పూర్తిగా మీరు వసూలు చేసే పన్నులు ద్వారానే సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ఈనెల 31 వరకు ఉన్న 90 శాతం రిబేట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఇంటి పన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించాలని కమీషనర్ అయాజ్ పట్టణ ప్రజలకు సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి చౌరస్తాలో మోత్కులగూడెం చౌరస్తాలో గురువారం సాయంత్రం జమ్మికుంట సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి త్రిబుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్ లేని 5 వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీల్లో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు దర్శనానికి వచ్చిన భక్తుడు మృతి



**మల్యాల, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త కొండాపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి రాజు (48) అనారోగ్యం బారిన పడి నాలుగు రోజుల క్రితం కొండగట్టుకు రాగా గురువారం సాయంత్రం అపస్మారక స్థితిలో ఉన్న సదరు భక్తుడి విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు. అప్పటికే ఆ వ్యక్తి చనిపోయినట్లు అంబులెన్స్ సిబ్బంది నిర్ధారించారు. ఈ మేరకు శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు.

## జాతీయ ఎస్‌సి కమీషన్ మెంబర్ రామచంద్రయ్యకు సన్మానం



**ఓదెల, ప్రభాత వార్త:**

జాతీయ ఎస్‌సి కమీషన్ మెంబర్ వడ్డేపల్లి రాంచందర్ ను శాలువాతో బిజెపి నాయకులు శనిగరపు రమేష్, ఎల్లంకి రాజు, పోతారపు కొమురయ్య గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... జాతీయ భావంతో నిబద్ధత కలిగిన కార్యకర్త రామచందర్ పేద కుటుంబం నుండి మామూలు సింగరేణి కార్మికుని బిడ్డగా చిన్నతనం నుండి ఏబివిపి, ఆర్ఎస్ఎస్, బిజెపిలో అంచెలంచెలుగా పనిచేస్తూ వచ్చారని, సామాన్య కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరమని, ఇది ఒక్క బిజెపి పార్టీలో మాత్రమే సాధ్యమని నిరూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మాజీ పట్టణ అధ్యక్షుడు యెల్లంకి రాజు, పోతారపు కొమురయ్య పాల్గొన్నారు.

## కూరగాయాల మార్కెట్ ను సందర్శించిన నాబార్డ్ ఏజీఎం



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలో కూరగాయాల మార్కెట్ ను కరీంనగర్ క్లస్టర్ ఆఫీసర్ జయప్రకాష్ గురువారం కూరగాయాల మార్కెట్ ను సందర్శించారు. వారి వెంట ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, రామినేని సునీల్ లు అధికారులకు కూరగాయాల మార్కెట్ ను అభివృద్ధి చేయాలని సూచించగా ఈ సందర్భంగా నాబార్డ్ ఏజీఎం మార్కెట్ కు స్థలం సూచించితే కూరగాయాలు అమ్ముకునే వారికి నాబార్డ్ నిధులతో షెడ్లు కట్టిస్తామని కరీంనగర్ క్లస్టర్ ఆఫీసర్ జయప్రకాష్ హామీ ఇచ్చారు.

## జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా లక్ష్మారెడ్డి



**అభినందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది డబ్బు లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కోర్టులో జరిగిన ఎన్నికలలో రాచకొండ శ్రీరాములు, డబ్బు లక్ష్మారెడ్డిలు పోటిపడగా 2 ఓట్ల తేడాతో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా డబ్బు లక్ష్మారెడ్డి గెలుపొందారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డిని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు,గర్భిణీలు,రంజాన్ ఉపవాస ఉపాధ్యాయులకు స్పాట్ డ్యూటీ నుండి మినహాయింపు ఇవ్వాలి

**డిఈవోకు టిఎస్ యుటిఎఫ్ వినతి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



పదవ తరగతి స్పాట్ విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను, గర్భిణీ ఉపాధ్యాయులను, 58 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులను మినహాయించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా విద్యాధికారిని కోరింది. ఈ మేరకు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్‌సుందర్, జిల్లా కార్యదర్శి పివి ప్రసాద్ గురువారం జిల్లా విద్యాధికారికి ప్రాతినిధ్యం చేశారు. జిల్లాలో పేరుకుపోయిన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంతో పాటు గత సంవత్సరపు ఉపాధ్యాయుల స్పాట్ డబుబ్లడ వెంటనే చెల్లించాలని కోరారు. 2021-22 సంవత్సరపు బయోసైన్స్, ఫిజికల్ సైన్స్ స్పాట్ డబ్బులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రకాష్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

***మిర్యాలగూఐడ, మార్చి 28 ప్రభాతవార్త***

మిర్యాలగూడ పట్టణం ప్రకాష్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన కనకదుర్గా మహంకాళి మహాలక్ష్మి మహా సరస్వతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, వార్డు ఇంచార్జి ఐల వెంకన్నగౌడ్, శేఖర్, పాండు, కోల నాగరాజు, సత్యంయాదవ్, అంజనేయులు, పులినాయక్, దేశిరామ్‌నాయక్, వార్డు యువకులు, మహిళలు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆత్మహత్య చేసుకోవద్దు, ధైర్యంగా ఉండండి అండగా మేమున్నాం

**- పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి కేటీఆర్**



**తంగళ్ళపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువుతోనే రైతులు అల్లాడుతున్నారని, రైతులు అధైర్య పడవద్దు, ధైర్యంగా ఉండండి అండగా మేమున్నాం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో గురువారం ఎండిన వరి పంట పొలాలను పార్టీ శ్రేణులతో కేటీఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తానన్న రుణమాఫీ చేయకుండా బ్యాంకుల ద్వారా రైతులకు నోటీసులు ఇప్పిస్తూ, రైతుల మెడపైన కత్తి పెట్టి రుణాలు కడతారా చస్తారా అన్నట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతుబంధు పెంచిస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏంటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎండిన పోయిన పది పదిహేను లక్షలు ఎకరాలను రాష్ట్రవ్యాప్తంగా మా ఎమ్మెల్యేలతో పూర్తి స్థాయిలో పరిశీలన చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులను చూస్తే గుండె తరుక్కుపోతుందని అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఆరోపించారు. మేడిగడ్డ వద్ద కుంగిపోయిన మూడు పల్లిర్లు వద్ద కాపర్ డామ్ కడితే రైతుల పంట పొలాలకు నీరు అందేదని తెలిపారు. ప్రభుత్వం మూడు నెలల నుండి కాలయాపన చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. ఢిల్లీకి జాతరలు, యాత్రలు తప్పితే రాష్ట్రానికి రేవంత్ చేసిందేమీ లేదు అని మండిపడ్డారు. ముఖ్యంగా కౌలు రైతులకు చేస్తానన్న లబ్ధి వెంటనే చేకూర్చాలి అని తెలిపారు. రైతులకు ఇస్తానన్న క్వింటాలుకు 500 బోనస్ ఇచ్చి వరి ధాన్యం కొనుగోలను కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. రైతులు ఆత్మహత్యలు లాంటి తీవ్రమైన చర్యలకు పాల్పడవద్దు అని తెలిపారు, పంట నష్టపోయిన రైతులకు 25 వేల పంట నష్టం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి చైర్మన్ తుల ఉమ, టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పడగల మానస రాజు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతులమీదుగా శిశు గృహ పాప దత్తత



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ శిశుగృహాలోని పాపను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ సీఏఆర్ఏ, అడాప్షన్ రెగ్యులేషన్స్ 2022 ప్రకారం దత్తతను హైదరాబాద్ చెందిన దంపతులకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. జనవరి నెలలో దత్తత ఇచ్చిన పాప యొక్క చెన్నైకి చెందిన దంపతులకు దత్తత ఉత్తర్వుల కాపీని గురువారం కలెక్టర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దత్తత తీసుకున్న దంపతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు భవిష్యత్తులో మంచి విద్య, పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, పిఓ(ఎన్ఐసి) తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సిబ్బంది రాజేశ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీల పేరుతో గారడీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**- తేల్చడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

**- 30న రైతు నిరసన దీక్షను విజయవంతం చేయండి**

**- విలేకరుల సమావేశంలో తేల్చి చెప్పిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ విప్ బాల్క సుమన్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసి గారడీ చేస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర మాజీ విప్ బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో ప్రజలకు లేని పోని భ్రమను కల్పించి, వంద రోజుల పాలనలో ఏ ఒక్క గ్యారెంటీ గానీ, ఒక్క హామీని గానీ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిందని వారు కాంగ్రెస్ పార్టీ విధానాలను తీవ్రంగా విమర్శించారు. గురువారం నాడు గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంట ఎండిపోయి రైతాంగం అయ్యో రామా అంటుంటే వచ్చే పాయే అని కాంగ్రెస్ పార్టీ నాయకులు రోజులు గడుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో సుమారు 20లక్షల మంది రైతులు పంటలు ఎండిపోయి నిరాశతో ఎదురు చూస్తుంటే మాఫీ చేస్తానన్న రుణ మాఫీని మరిచిపోయారని కాంగ్రెస్ పార్టీని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ నెల 30న జిల్లా కేంద్రంలో రైతుల సమస్యలపై రైతు నిరసన దీక్షను చేపడుతున్నట్లు కొప్పుల ఈశ్వర్ ప్రకటించారు. ఈ దీక్షలో జిల్లాలోని రైతు బాధితులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు. ఎండిపోయిన పొలానికి ఎకరాకు 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు బంధు, రైతు భీమా వర్తించడంతో రైతులు ఆనందంగా వారి వ్యవసాయాన్ని సాగించారని, ఈ రోజు కాంగ్రెస్ పార్టీ పరిపాలన వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు రైతులు ఆందోళన చెందుతున్నారని, భవిష్యత్‌ను ఆలోచిస్తూ భయాందోళనతో ఉన్నారని, రైతును ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వం ముందుకు సాగలేదని అన్నారు. ప్రజల అవసరాలు తీర్చలేని ప్రభుత్వం ఏమీ చేయాలోనని పూటకో అబద్ధం ఆడుతుందని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతితోపాటు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఈ నాటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని వారు నిలదీశారు. అలాగే సింగరేణి కార్మికులు అధికంగా ఉన్న ఈ పెద్దపల్లి నియోజక వర్గంలో కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు విషయమై తాము ఖచ్చితమైన హామీని ఇస్తామని, పోరాటాన్ని చేస్తామని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. సింగరేణి కార్మికునిగా తనను పార్లమెంట్‌కు పోయే అవకాశం కల్పిస్తే సింగరేణి కార్మికుల సమస్యలను ఒక కార్మికునిలాగా ప్రతి సమస్యను పార్లమెంట్‌లో చర్చించి కార్మికులకు న్యాయం చేస్తానని, ఈ అవకాశం తనకు కల్పించాలని కోరారు. సింగరేణి కార్మిక కుటుంబం నుంచి వచ్చి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్రాన్ని సాధించే వరకు బిఆర్ఎస్‌లో అనేక పోరాటాలు చేసిన కొప్పుల ఈశ్వర్ 2001 నుంచి ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, వివేక్ లాంటి వారైతే ఇప్పటికీ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అన్ని పార్టీలను మార్చాడని మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారానికి వస్తే మళ్లీ పార్టీ మారనని ప్రమాణం చేయించి, ఓటు వేయాలని కోరారు. రోజుకో పార్టీ మార్చి, నాయకత్వాలతో విభేధాలు పెట్టుకునే వివేక్ స్థిరమైన రాజకీయ నాయకునిగా ఉండడని, ప్రజల మేలు అసలే పట్టించుకోడని, ఆయన సంపాదన, ఆస్తులను కాపాడుకోవడమే లక్ష్యంగా వివేక్ కుటుంబం ఉంటుందని ఆరోపించారు. వివేక్ చెన్నూరు ఎమ్మెల్యేగా ఉండి, తన సోదరుడు బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఉండగా, మళ్లీ వివేక్ కొడుకుకే పెద్దపల్లి పార్లమెంట్ సీట్ అవసరమా అని ఆయన ప్రశ్నించారు. దళితులు ఈ విషయంలో ఒక సారి పునరాలోచించాలని కోరారు. తెలంగాణ కోట్లాది సాధించుకుందని, తెలంగాణ ఉద్యమం చేసిన కొప్పుల ఈశ్వర్‌పై రాజకీయ పరిజ్ఞానం లేని తెలంగాణ ఉద్యమం అంటే తెలవని వివేక్ కుమారుడు వంశీకృష్ణకు పోటీ చేసే అర్హత లేదని ఆయన చెప్పారు. ప్రజలు ఈ విషయంలో ఆలోచించి, అనుభవం గల తెలంగాణ ఉద్యమం కోసం జైలుకు పోయి, ఉద్యమాలు చేసిన కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

### దళితుడు కావాలా... ధనవంతుడు కావాలా

**- ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**

దేశంలో సంపన్నవంతులైనటువంటి వివేక్ కుటుంబం, దళితుడైన కొప్పుల ఈశ్వర్‌పై పోటీ చేయడం తగదని బిఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గం అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. దేశంలో ఒక ధనవంతుని కుటుంబంగా ఉన్న వివేక్ ఇంకా దళితులకు రాజ్యాంగం కల్పిస్తున్న రిజర్వేషన్‌పై పోటీ చేయాల్సిన అవసరం లేదని, జనరల్ స్థానాల్లో పోటి చేయాలని ఆయన సూచించారు. కొప్పుల ఈశ్వర్ లాంటి ఒక నీతి, నిజాయితీ గల స్థిరమైన రాజకీయ వేత్తను కార్మిక, కర్షకులందరూ మద్ధతు ప్రకటించి, పార్లమెంట్ సభ్యునిగా ఎన్నుకోవాలని కోరారు. దళిత వర్గాలకు చెందిన ఈశ్వర్‌ను గెలిపించి, దళితుల సంక్షేమం కోసం ముందుకు నడిపించాలని ఆర్ఎస్.ప్రవీణ్ అన్నారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ లాంటి సౌమ్యుడు, వివాదారహితుడైన కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక హరి, పిటి.స్వామి, మురళీధర్ రావు, గోపు అయిలయ్య, తోడేటి శంకర్ గౌడ్, పెంట రాజేష్, మహిళా కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవితా సరోజనీతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సెస్‌ను కాపాడాలని మంత్రి తుమ్మలకు వినతి

**- మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు, సెస్ చైర్మన్ రామారావు**



**తంగళ్ళపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:** 52 సంవత్సరాల చరిత్ర గల సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం(సెస్)ను వినియోగదారుల కోసం కాపాడి, ప్రభుత్వం బలోపేతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావును మర్యాదపూర్వకంగా కలిసి మాజీ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతిలు గురువారం కోరారు. ఈ మేరకు సెస్ 2,97,708 సభ్యులతో, 2,55,830 కనెక్షన్లతో, సభ్యుల వాటా ధనం 6,14,81,587 రూ.తో రాజన్న సిరిసిల్ల జిల్లాలో తన సేవలను వినియోగదారులకు అందిస్తున్నది అని మంత్రికి తెలియజేశారు. ఫిబ్రవరి మాసంలో సెస్‌ను మూసివేయాలని, ఎన్ డిపిసిఎల్‌లో విలీనం చేయాలన్న ప్రతిపాదనను ఇఆర్‌సి ప్రభుత్వానికి నివేదించిది అని తెలిపారు. ఈ నివేదిక హేతుబద్ధంగా లేదని, ఆర్థిక లావాదేవీలలో ప్రభుత్వ బకాయిలు సుమారు 500 కోట్ల వరకు ఉన్నందున సెస్ అప్పులో ఉన్నదన్న వాదన సత్యదూరమని మంత్రికి విన్నవించి వాటికి సంబంధించిన వివరాలు సమర్పించారు. సెస్‌ను బలోపేతం చేయడం కోసం సహకార శాఖ ఒక విమర్శణాత్మక విశ్లేషణ, భవిష్యత్తు కార్యక్రమం రూపకల్పన, ప్రభుత్వ సహకారం అందచనా తదిరత అంశాల పైన వినియోగదారలు, ఉద్యోగులు, సహకార సంఘం నాయకులు, జిల్లా ప్రజా ప్రతినిధులతో సమాలోచనలు జరిపి, సెస్‌ను విజయవంతంగా ముందుకు తీసుకొని పోవడానికి పునరంకితం అయ్యే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

# ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**- స్వీప్‌కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెరిగేలా స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 7 లక్షల 15వేల 735 మంది ఓటర్లు ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఓటరు ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటు ప్రాముఖ్యతపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్, సీనియర్ సిటిజన్లు అంతా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న వృద్ధాశ్రమాలు, దివ్యాంగుల సంస్థలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 85 సంవత్సరాల వయస్సు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైతే ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని వివరించాలని అన్నారు. రామగుండంలో సింగరేణి మైనింగ్ ఏరియా, ఎన్టీపీసీ, కేశోరాం ఫ్యాక్టరీ, ఆర్ఎఫ్‌సిఎల్ మొదలగు సంస్థల వద్ద పని చేసే కార్యక్రమాల కోసం ప్రత్యేక ఓటరు నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు హనుమ నాయక్, బి.గంగయ్య, జడ్పి సిఇఓ నరేందర్, డిఆర్‌డిఓ రవీందర్, డిపిఓ ఆశాలత, డిఈవో డి.మాధవి, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన, పరిశ్రమల శాఖ జిఎం మధుసూదన చారి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.